Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో
నూతనంగా ప్రారంభించిన
యువతరం తెలుగు దినపత్రిక లో
పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు,
నియోజకవర్గ ప్రతినిధులు,
మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309




వరల్డ్ రికార్డ్... 4 కి.మీ దూరంలో ఉన్న రష్యా సైనికులను కాల్చి చంపిన ఉక్రెయిన్ స్నైపర్

ప్రచురణ : కర్నూలు సంపుటి : 03 సంచిక : 27 , పేజిలు : 08, వెల రూ. 4 రూ/ సోమవారం 18- 08 - 2025

## పుతిన్ ఆలోచన అదే.. రష్యాపై విరుచుకుపడిన జెలెన్ స్కీ

అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన భేటీ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



కీవ్: అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన భేటీ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## అమెరికా-భారత్ కలిసి ముందుకు సాగుతాయి

టారిఫ్‌ల ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్య

భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మార్కో రుబియో




వాషింగ్టన్: అమెరికా-భారత్‌లు ఉమ్మడి దృక్పథంతో ఐక్యంగా ఉన్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలిపారు. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను మిగతా 2లో

## మానవత్వాన్ని ఏఐ తుడిచిపెడుతుంది..

అది తెలివి మీరితే మనిషి విధించిన పరిమితులను అధిగమించేందుకు యత్నిస్తుంది

మాతృత్వ లక్షణాలను జోడించాలని పిలుపు



లాస్‌వేగాస్ : కృత్రిమ మేధ (ఏఐ) మానవత్వాన్ని తుడిచి పెట్టే ప్రమాదముందని ఏఐ గాడ్‌ఫాదర్ జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. ఏఐపై శాశ్వత మానవ ఆధిపత్యాన్ని కొనసాగించడం మిగతా 2లో

## 'ఆ విషయంలో ఏపీ రెండో స్థానం'




- గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.
- అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశారు.
- ఎన్డీయే ప్రభుత్వంలో పోలీసు శాఖకు అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు.

## ఆ స్థాయి ఉంటేనే
# శత్రువుగా భావిస్తా..

**'నా జీవిత ఆశయం అదే'..**

**ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేస్తాను**

**ఎవరినీ శత్రువుగా చూసే ఉద్దేశం లేదన్న రేవంత్ రెడ్డి**

ఎవరో నచ్చలేదని ఈ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే మూర్ఖత్వమే: రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడకుండా, వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర్ఖత్వం ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోనని, ఎవరినీ శత్రువుగా చూడనని ఆయన తేల్చి చెప్పారు.



తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరేటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడకుండా, వ్యక్తిగత కారణాలతో ఎవరో నచ్చలేదని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే మూర్ఖత్వం మిగతా 2లో

## మీరు నాకు పెద్దన్న'



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.
- రజినీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
- "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కళ్యాణ్.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రజినీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మిగతా 2లో

ఏపీ

## జగన్ కు సవాళ్లు విసిరారు...
## గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

**అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపలేరు**

జూనియర్ ఎన్టీఆర్‌కు సపోర్ట్ చేస్తూ.. పవన్ కల్యాణ్ సినిమాపై రోజా విమర్శలు

"ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి!

సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు.



టాలీవుడ్ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన నటించిన వార్-2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తామని అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించినట్టుగా వార్తలు రావడం... దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ మిగతా 2లో

## బీజేపీకో న్యాయం మాకో న్యాయమా?



ఎస్ఐఆర్ అసలు రంగును బయటపెడతాం: రాహుల్ గాంధీ

బీజేపీ చెప్పుచేతల్లో ఈసీ నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. మిగతా 2లో

# షరతుల్లేవ్.. తీసేయండి

**ఫొటో కనిపించేలా ఉంటే చాలు**

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచితబస్సు హామీ మేరకు.. -స్త్రీ శక్తి- పేరుతో రాష్ట్రంలో ఉచిత బస్సును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

ఈ పథకానికి సంబంధించి కొన్ని షరతులు విధించారు.

వీటి ప్రకారం.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సర్వీసులు ఉండబోవని స్పష్టం చేశారు.



గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచితబస్సు హామీ మేరకు.. -స్త్రీ శక్తి- పేరుతో రాష్ట్రంలో ఉచిత బస్సును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా 2లో

## ఈ ఆడియో నాది కాదు... ఎన్టీఆర్ అభిమానులు బాధపడితే క్షమించాలి




- జూనియర్ ఎన్టీఆర్‌పై దూషణల ఆడియో కలకలం
- టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై మండిపడుతున్న ఎన్టీఆర్ అభిమానులు
- స్పందించిన అనంతపురం ఎమ్మెల్యే
- ఆ ఆడియోలో వాయిస్ తనది కాదని స్పష్టీకరణ
- స్థానిక రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ప్రచారం అని ఆరోపణ మిగతా 2లో

## జగన్ దేశాన్ని అవమానించారు...
# జాతికి క్షమాపణ చెప్పాలి

**జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు**

**సినిమాల్లో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాలి**

జగన్ దేశానికి క్షమాపణ చెప్పాలి

స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ

ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య

జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం

నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో మంత్రి లోకేశ్

కాబోయే దంపతులను ఆశీర్వదించిన మంత్రి

పాలకొల్లులో మంత్రికి గజమాలతో ఘన స్వాగతం

మంత్రి నారా లోకేశ్ ను సత్కరించిన రామానాయుడు

వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని మిగతా 2లో



## ఉన్మాదుల్లా టీడీపీ ఎమ్మెల్యేలు




- మహిళల్ని వేధించేందుకే టీడీపీ నేతలకు చంద్రబాబు ఎమ్మెల్యే పదవులు కట్టబెట్టారని వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మంచ నాగ మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- మహిళల పట్ల టీడీపీ ఎమ్మెల్యేల దురాగతాలపై మంచ నాగ మల్లేశ్వరి స్పందించారు.
- 'ఎమ్మెల్యే కూన రవి కుమార్ మహిళ ఉద్యోగిని లైంగికంగా వేధించారు. మిగతా 2లో

## పుతిన్ ఆలోచన అదే.. రష్యాపై విరుచుకుపడిన జెలెన్ స్కీ

ట్రంప్, పుతిన్ జరిపే చర్చల సఫలం కావు అంటూ వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యం పుతిన్‌కు లేదంటూ విమర్శలు చేశారు. అందువల్లే ఈ భేటీని పుతిన్ వ్యక్తిగత విజయంగా జెలెన్ స్కీ అభివర్ణిస్తున్నారు.అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ మధ్య భేటీ జరుగుతున్న నేపథ్యంలో జెలెన్ స్కీ స్పందించారు. ఈ సందర్భంగా జెలెన్ స్కీ ట్విట్టర్ వేదికగా వీడియోలో మాట్లాడుతూ.. ఉక్రెయిన్ లేకుండా ట్రంప్, పుతిన్ చర్చలేంటి?. ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్న రోజున కూడా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తున్నాయి. యుద్ధాన్ని ముగించే ఉద్దేశ్యం మాస్కోకు లేదని మరోసారి నిరూపితం అయ్యింది. యుద్ధానికి సరైన ముగింపు ఎలా సాధించాలనే దానిపై ఉక్రెయిన్.. వాషింగ్టన్, యూరోపియన్ మిత్రదేశాలతో చర్చలు జరుపుతోంది. ఆయా దేశాలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తోంది. యుద్ధాన్ని ముగించడానికి ఉక్రెయిన్ సాధ్యమైనంత పనిచేయడానికి సిద్ధంగా ఉంది. మేము అమెరికా నుండి బలమైన స్థానాన్ని ఆశిస్తున్నాము' అని చెప్పుకొచ్చారు.

## అమెరికా-భారత్ కలిసి ముందుకు సాగుతాయి

పరిష్కరించుకుంటూ మెరుగైన భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై భారీగా టారిఫ్‌లను విధించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న భారత ప్రజలకు అమెరికా తరఫున, వ్యక్తిగతంగా మార్కో రుబియో శుక్రవారం శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతియుత, సౌభాగ్యవంత, భద్రత కలిగిన ఇండో%-%పసిఫిక్ లక్ష్యానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వాన్ని ఏఐ తుడిచిపెడుతుంది..

సాధ్యమవుతుందనే వాదనను ఏఐ గాడ్‌ఫాదర్ జెఫ్రీ హింటన్ తిరస్కరించారు. ఎప్పుడైతే ఏఐ సిస్టమ్స్ మానవుల కన్నా అధిక తెలివితేటలు గలవి అవుతాయో, అప్పుడు అవి మనిషి విధించిన పరిమితులను అధిగమించేందుకు మార్గాలను అన్వేషించగలుగుతాయని చెప్పారు. ఏఐని వినయ, విధేయతలు కలిగిన దానిగా ఉంచేందుకు చేసే ప్రయత్నాలు అంతిమంగా విఫలమవుతాయన్నారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత దాన్ని సృష్టించిన మనుషుల కన్నా ఎక్కువగా అడ్వాన్స్‌డ్ ఏఐకి ఉంటుందని తెలిపారు. లాస్ వెగాస్‌లో ఇటీవల జరిగిన ఏఐ4 సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ సిస్టమ్స్‌కు మాతృత్వాన్ని జోడించడం వల్ల మానవుల పట్ల సంరక్షణ, పరిరక్షణ దృష్టితో చూసే విధంగా వాటికి మార్గదర్శనం చేయవచ్చునని తెలిపారు. హింటన్ డీప్ లెర్నింగ్ టెక్నాలజీస్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఏఐ అంతిమంగా మానవుడి అంతానికి దారి తీసే అవకాశం 10-20 శాతం ఉందని గతంలో చెప్పారు.

## 'ఆ విషయంలో ఏపీ రెండో స్థానం'

గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో పోలీసు శాఖకు అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కోసం 'ఈగిల్ వ్యవస్థ' ను ప్రవేశపెట్టి ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధుల కింద ?2.5 కోట్లు కేటాయించిన హెటిరో సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.వచ్చే నెల రోజుల్లోనే పోలీసు విభాగానికి కొత్త వాహనాలు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సీసీటీవీ కెమేరాల ఏర్పాటు జరుగుతోందని వివరించారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.

## మీరు నాకు పెద్దన్న'

పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన రజినీకాంత్.. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కళ్యాణ్.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలి" అని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.ఈ క్రమంలో పవన్ కళ్యాణ్‌ను తలైవా 'పొలిటికల్ తుఫాన్' అని పేర్కొనడం పోస్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ తరుణంలో తనకు కృతజ్ఞతలు చెబుతూ సూపర్ స్టార్ రజినీకాంత్ చేసిన ట్వీట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాజాగా స్పందించారు. ప్రియమైన పెద్దన్న రజినీకాంత్.. పెద్దన్న సమానులైన మీకు నమస్కారాలు. మీ ఆప్యాయతతో కూడిన మాటలకు, ఆశీర్వాదాలకు నేను నిజంగా కృతజ్ఞుడను అని తెలిపారు. మీ కీర్తి పెరగాలి, మరిన్ని విజయాలు సాధించాలని మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అని పవన్ కళ్యాణ్

## చంద్రబాబు స్క్రిప్ట్‌నే రేవంత్ వినిపించారు

లేదని చెప్పడం అంటే బనకచర్లకు మద్దతు ప్రకటించడమేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం నుంచి 240 టీఎంసీలకు పైగా నీళ్లను వాడుతున్నామని చెప్పాల్సిందని, ఇది చెప్పలేదు అంటే బనకచర్లకు అనుమతిస్తున్నట్లే అని స్పష్టమవుతుందన్నారు. బనకచర్ల కట్టి తీరుతామన్న చంద్రబాబుకు అనుకూలంగానే.. కాళేశ్వరంలో మాకు నీళ్లు అవసరం లేదు అన్నట్లు ఉందని ఆరోపించారు.ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు.

## ఈ ఆడియో నాది కాదు... ఎన్టీఆర్ అభిమానులు బాధపడితే క్షమించాలి

సోషల్ మీడియాలో తన పేరుతో వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో క్లిప్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందించారు. సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తున్నట్లుగా ఉన్న ఆ ఆడియోతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చిచెప్పారు. అది తన గొంతు కాదని, స్థానిక రాజకీయాల్లో తనపై గిట్టనివారే ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.ఈ వివాదంపై దగ్గుపాటి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. "సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఆడియో రికార్డు నాది కాదు. స్థానిక రాజకీయాల్లో భాగంగా కొందరు నాపై కుట్ర పన్నారు. నాకు చిన్నప్పటి నుంచి నారా, నందమూరి కుటుంబాల పట్ల ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయి," అని ఆయన వివరించారు.ఈ ఆడియో వల్ల జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల మనోభావాలు దెబ్బతిని ఉంటే, తన తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నానని ఆయన వినమ్రంగా తెలిపారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని ఆయన కోరారు.

## ఉన్మాదుల్లా టీడీపీ ఎమ్మెల్యేలు

మహిళల్ని వేధించేందుకే టీడీపీ నేతలకు చంద్రబాబు ఎమ్మెల్యే పదవులు కట్టబెట్టారని వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మంచ నాగ మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల పట్ల టీడీపీ ఎమ్మెల్యేల దురాగతాలపై మంచ నాగ మల్లేశ్వరి స్పందించారు.'ఎమ్మెల్యే కూన రవి కుమార్ మహిళ ఉద్యోగిని లైంగికంగా వేధించారు. పనులు కావాలంటే తమ కోరికలు తీర్చాలని మహిళలను టీడీపీ ఎమ్మెల్యేలు వేధిస్తున్నారు. దళిత మహిళ ఉద్యోగిని అని చూడకుండా అందరి ముందు అవమానించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వల్ల ఓ మహిళ ఆత్మహత్యకు చేసుకుంది.టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం మహిళను లైంగికంగా వేధించారు.ఎమ్మెల్యే ఆదిమూలం వేదింపులకు భయపడి ఆ మహిళ రాష్ట్రం వదిలి వెళ్ళిపోయింది.చోడవరం ఎమ్మెల్యే అడిగిన సీటు ఇవ్వలేదని ఆమెను ఇబ్బంది పెట్టారు. మహిళలను వేధించడానికి టీడీపీ నేతలకు చంద్రబాబు ఎమ్మెల్యేల పదవులు ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్మాదుల్లా వ్యవహరిస్తున్నారు. అనంతపురంలో టీడీపీ నేతలు మైనర్ బాలికపై దారుణానికి ఒడిగట్టారు. టీడీపీలో ఉన్న మహిళలకు అన్యాయం జరిగిన హోం మంత్రి స్పందించలేదు.

## వరల్డ్ రికార్డ్... 4 కి.మీ దూరంలో ఉన్న రష్యా సైనికులను కాల్చి చంపిన ఉక్రెయిన్ స్నైపర్

రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు చెందిన ఓ స్నైపర్ అసాధారణ ప్రతిభతో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఏకంగా 13,000 అడుగుల (దాదాపు 4 కిలోమీటర్లు) దూరం నుంచి రష్యా సైనికుడిని గురితప్పకుండా కాల్చి చంపి చరిత్ర సృష్టించాడు. ఈ విషయాన్ని కీవ్‌పోస్ట్ పత్రిక అధికారికంగా ప్రకటించింది.పొక్రొవ్స్క్ ప్రాంతంలో ఆగస్టు 14న ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సైనిక వర్గాలు తెలిపాయి. స్థానికంగా తయారు చేసిన శక్తివంతమైన 'ఎలిగేటర్ 14.5 ఎంఎం' రైఫిల్‌తో ఈ స్నైపర్ ఇద్దరు రష్యా సైనికులను మట్టుబెట్టినట్లు సమాచారం. ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకున్నట్లు మిలిటరీ జర్నలిస్ట్ యూరి బుట్సోవ్ ధ్రువీకరించారు.గతంలో అత్యంత దూరం నుంచి లక్ష్యాన్ని ఛేదించిన రికార్డు కూడా ఉక్రెయిన్ సైనికుడి పేరిటే ఉంది. అప్పట్లో 12,400 అడుగుల దూరం నుంచి ఓ రష్యా సైనికుడిని హతమార్చగా, తాజా ఘటనతో ఆ రికార్డు బద్దలైంది. రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా నేత ట్రంప్ మధ్య భేటీకి ఒక్క రోజు ముందు ఈ రికార్డు నమోదు కావడం గమనార్హం.ఇటీవల కాలంలో రష్యా దాడులను తీవ్రంగా ఎదుర్కొంటున్న పొక్రొవ్స్క్ ప్రాంతంలో ఈ ఘనత సాధించడం ఉక్రెయిన్ సైన్యం యొక్క సాంకేతిక నైపుణ్యానికి, పోరాట పటిమకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ఆ స్థాయి ఉంటేనే శత్రువుగా భావిస్తా..

ఉండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో వాక్కులమ్మ ప్రచురణ సంస్థ ద్వారా వెలువడిన "హసిత బాష్పాలు" (కావ్య రూపం) పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వల్లే ప్రజల సమస్యలను పరిష్కరించే అవకాశం తనకు లభించిందని ఆయన అన్నారు.తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో అధికారాన్ని దుర్వినియోగం చేయబోనని, ఎవరినీ శత్రువుగా చూడనని ఆయన తేల్చి చెప్పారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని అన్నారు.2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని ఆయన గుర్తు చేశారు. గతంలో ఎటువంటి మంత్రి పదవి చేపట్టకుండానే నేరుగా ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యానంటే, భగవంతుడు తనపై ఏదో గురుతర బాధ్యతను ఉంచాడని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. అంబేద్కర్ చెప్పినట్లుగా, అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పేదవాడు ఆత్మగౌరవంతో జీవించడమని ఆయన ఉద్ఘాటించారు.ఉద్యమం సమయంలో ఎంతోమంది సర్వం కోల్పోయారని రేవంత్ రెడ్డి అన్నారు. నిజమైన ఉద్యమకారుడు ఎప్పుడూ తాను ఉద్యమకారుడినని చెప్పుకోడని ఆయన అన్నారు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు స్ఫూర్తినివ్వాలనే సంకల్పంతో పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.తెలంగాణ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. గూడ అంజన్న, దశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరేటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.కొందరు నకిలీ ఉద్యమకారులు తామే ఉద్యమకారులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. వారు అలా చెప్పుకొని తిరగడానికి కారణం.. నిజమైన ఉద్యమకారులు ఎవ్వరూ కూడా మేము ఉద్యమకారులం అని చెప్పుకోకవడం అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నిజమైన ఉద్యమకారులంతా గర్వంగా చెప్పుకోవాలని.. మీ వల్లే తెలంగాణ వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో తాను ఎవరినీ శత్రువులుగా చూడను.. అలా చూడాలన్నా వాళ్ళకి ఆ స్థాయి ఉండాలని అన్నారు.ప్రపంచంలోనే ఒక గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే తన జీవిత ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల సమస్య పరిష్కరించడానికి తనకు ఒక అవకాశం వచ్చిందంటే శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తానని చెప్పారు. టీజీ జెన్కో ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాక్కులమ్మ ప్రచురణ నుంచి వెలువడిన హసిత బాష్పాలు (కావ్యరూపం) పుస్తకాన్ని ఆవిష్కరించి, రచయిత శ్రీరామ్‌ని, అందెశ్రీ ని అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు."ఒక సాధారణ వ్యవసాయ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయకుండా, ఎవరో నచ్చలేదని వారిపై ఈ అధికారాన్ని వినియోగిస్తే అంతకన్నా మూర?త్వం ఉండదు. నేను ఎవరినీ శత్రువుగా చూడను. నేను కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తా. 2006లో జెడ్పీటీసీ సభ్యుడిగా, 2007లో ఎమ్మెల్సీగా, 2009 ఎమ్మెల్యేగా, 2014లో ఎంపీగా, 2023 సీఎంగా.. తెలంగాణ ప్రజలు పెద్ద బాధ్యతను నా భుజాలపై పెట్టారు. ఏ హోదా నిర్వహించకుండానే, ఏ మంత్రి పదవి చేపట్టకుండానే ఈ పదవిలోకి వచ్చానంటే భగవంతుడు ఏదో బాధ్యత నాపై పెట్టాడని బలంగా నమ్ముతాను.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతకగలగాలి. సొంతింటి కల నిజమైనప్పుడే పేదవాడు ఆత్మగౌరవడంతో నిలబడగలుగుతాడు. అందుకోసమే తొలి విడతగా 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను చేపట్టాం. సన్నబియ్యంతో అన్నం తింటున్నారంటే అది వారికి ఆత్మగౌరవం. ఈరోజు రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు రాక, మాకంటూ ఒక గుర్తింపు లేదని బాధ పడుతుంటే ప్రభుత్వం ఈరోజు రేషన్ కార్డులను అందిస్తోంది.నేనేమీ మీకన్నా గొప్పవాడిని కాదు. మీలో ఒకడిని. కవులు గూడ అంజన్న, దాశరధి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణ రావు, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి ఎందరో మహానుభావులు ప్రజలను చైతన్య వంతులను చేయడంలో, తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని నింపడంలో ఎంతగానో కృషి చేశారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరు. చాలా మంది ఉద్యమకారులు సర్వం కోల్పోయారు. ఆస్తులు, అంతస్తులు సర్వస్వం కోల్పోయారు. ఉద్యమకారులనే గొప్ప పదాన్ని మాకు మేము ఆపాదించుకోవడం సరికాదు. అందెశ్రీ, గద్దర్ లాంటి వారు ఏమీ ఆశించకుండా ప్రజలకు ప్రేరణ ఇవ్వాలన్న ఒక సంకల్పంతో వారు నడిచారు.దేశ స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే నా లక్ష్యం. అందుకోసం నిరంతరం కృషి చేస్తా.." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పుస్తకావిష్కరణ మహోత్సవంలో ముఖ్యమంత్రి కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు, శ్రీరామ్ సర్, ప్రజా కవి అందెశ్రీ, డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, రామకృష్ణానందతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు

# జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

అవమానించడమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సినిమాలు, సీరియళ్లలో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. లింగ వివక్ష, అవమానకరమైన సంభాషణలను నియంత్రించాలన్నారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మహిళల పట్ల గౌరవం నిజమైన నాగరిక సమాజానికి పునాది అని తెలిపారు. పిల్లలు చూసే విధంగా సినిమాలు, సీరియళ్లు రూపొందాలన్నారు. ఇంట్లో తెరపై చూసేదే వారు నేర్చుకునే అవకాశముందని వివరించారు.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు శ్రీజ, పవన్ లను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు చేరుకున్న మంత్రి నారా లోకేశ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు.మంత్రి నారా లోకేశ్ ను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పొత్తూరి రామాంజనేయ రాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.దఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దేశానికి క్షమాపణ చెప్పాలని మంత్రి లోకేష్ డిమాండ్ చేసారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మన త్రివర్ణ పతాకాన్ని జెండా ఎగరవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య సమరానికి తీవ్రమైన అవమానం అని మండిపడ్డారు.ఆయనకి ప్రజలు ఎలాగూ గుర్తు లేరు, ఇండిపెండెన్స్ డే కూడా గుర్తులేదా అని నిలదీశారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మాత్రం స్వాతంత్ర్య దినోత్సవం ఎలా మర్చిపోతారని ప్రశ్నించారు.దేశ స్వాతంత్ర్యాన్ని అవమానించిన జగన్ యావత్ భారత దేశానికి క్షమాపణ చెప్పాలని లోకేష్ తో సహా కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాగా నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగన్ ఎలాంటి కార్యక్రమాలకు హాజరు కాకుండా ఇంటికే పరిమితం అయ్యారు.ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదన్నారు.ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసిన కేటీఆర్.. ఫార్మా సిటీ భూములను రియల్ ఎస్టేట్ కోసం వాడలేరని అసెంబ్లీలోనే రెండేళ్ల క్రితం హెచ్చరించానన్నారు. విజన్ లేని రేవంత్ వలన ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. వేల కోట్ల రూపాయల ఫార్మా సిటీ పెట్టుబడులు వెనక్కి పోయాయి. లక్షల ఉద్యోగాల కల్పన ఆగిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతన్నలు మోసపోయారంటూ కేటీఆర్ చెప్పుకొచ్చారు.గత కేసీఆర్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20 వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేసిందన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీ కి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.కేవలం తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజాధనం వృధా అవుతుందని ఆయన ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు.

# జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

భగ్గుమనడం తెలిసిందే. ఎన్టీఆర్ అభిమానులు అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసాద్ ఫ్లెక్సీలు ధ్వంసం చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై వైసీపీ మహిళా నేత రోజా స్పందించారు. "ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి! సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు. వీళ్లు (టీడీపీ ఎమ్మెల్యే (ప్రసాద్) చిన్న ఎన్టీఆర్ సినిమాలు ఆపేస్తాం అని బెదిరించడం చూస్తుంటే, అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపేస్తాం అన్నంత హాస్యాస్పదంగా ఉంది. సినిమా బాగుంటే ఎవరూ ఏం చేయలేరు, ఎవరూ అడ్డుకోలేరు. సినిమా బాగాలేకపోతే ఎవరూ ఆడించలేరు. హరిహర వీరమల్లు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సులు చేసి, టికెట్లు ఫ్రీగా ఇస్తే కూడా వాళ్ల అభిమానులే థియేటర్లకు రాలేక ఏడుస్తూ ఆ సినిమాను ఎలా తిట్టారో మనం కళ్లారా చూశాం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాల్సింది... రాజకీయాలు రాజకీయల్లా చేయండి. సినిమాల విషయం సినిమావాళ్లు చూసుకుంటారు. సినిమా ఫంక్షన్లలో జగన్ ను తిట్టడం, సవాళ్లు విసరడం చేస్తే... గేమ్ చేంజర్, హరిహరవీరమల్లు వంటి సినిమాలు ఏమయ్యాయో మనం కళ్లారా చూశాం. కాబట్టి, సినిమాను రాజకీయాన్ని మిక్స్ చేయొద్దు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు... ఆయన సినిమాలు చేసుకుంటున్నారు. ఆయన సినిమాలు ఎలా హిట్టవుతున్నాయి, ఆయన పెర్ఫార్మెన్స్ కు ఇంటర్నేషనల్ లెవల్లో ఏ విధంగా అవార్డులు వస్తున్నాయి అనేది మనం చూస్తూనే ఉన్నాం. కానీ, మైక్ లు ఉన్నాయని, పచ్చ చానళ్లు ఉన్నాయని, తాము ఏం చెప్పినా వేస్తారని అనుకుంటే... చూసే జనం నవ్వుతారు" అంటూ రోజా పేర్కొన్నారు.జూనియర్ ఎన్టీఆర్ కు సపోర్ట్ చేస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు.ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆడియో క్లిప్‌పై స్పందించారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాల్లో లేని వారిపై ఇంత అసభ్యంగా మాట్లాడటాన్ని ఎవరూ సమర్థించరు అని మండిపడ్డారు.సినిమాలు, రాజకీయాలను వేరు వేరుగా చూడాలని చెప్పారు. సినిమాలు బాగుంటే ఎవరూ ఆపలేరు.. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో విషయం ఉంటే తప్పకుండా జనాలు వెళ్తారు.. చూస్తారు..ఎవరు ఆపినా ఆగరు అని అన్నారు. ఎమ్మెల్యేలంతా ప్రత్యేకంగా చొరవ తీసుకున్నా కూడా పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని చూడలేదు. నచ్చకపోతే ఎంత బలవంత పెట్టినా చూడరు.. నచ్చితే ఎవరు అడ్డుకోలేరు అని అన్నారు. కాగా, ఆడియో క్లిప్ వైరల్ కావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా వీడియో విడుదల చేశారు. ఆ ఆడియో తనది కాదని, ఇది రాజకీయ కుట్ర అని దగ్గుపాటి ప్రసాద్ ఖండిస్తూ అభిమానులను శాంతింపజేయడానికి క్షమాపణలు తెలిపారు.

# షరతుల్లేవ్.. తీసేయండి

అయితే.. ఈ పథకానికి సంబంధించి కొన్ని షరతులు విధించారు. వీటి ప్రకారం.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సర్వీసులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు కూడా చెప్పారు. ఇక, బస్సులో ప్రయాణించే సమయంలో మహిళలు ఆధార్ సహా.. ఇతర గుర్తింపు కార్డులను ఒరిజినల్‌వే చూపించాలని పేర్కొన్నారు.ఈ నిబంధనలతోనే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అయితే.. శనివారం ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు మహిళలు జోరుగా ప్రయాణించారు. ఈ సమయంలో చాలా మంది ఒరిజినల్ గుర్తింపు కార్డులు లేకుండానే బస్సులు ఎక్కారు. కేవలం జిరాక్సులు, లేదా ఫోన్లలో ఉన్న డిజిటల్ గుర్తింపు కార్డులను చూపించారు. వీటిని కండెక్టర్లు అనుమతించలేదు. దీంతో మహిళలు వీటిని కూడా అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందింది. అలానే.. ఘాట్ రోడ్లలో ప్రయాణించే బస్సుల్లో ఉచితం లేదన్న విషయం తెలియక.. మన్యం సహా.. పార్వతీపురం, లోతుగడ్డ, లంబసింగి తదితర ప్రాంతాల్లో గిరిజనులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాలు కూడా ఉన్నతాధికారులకు చేరాయి.మొత్తంగా ఏ నిబంధనలు పెట్టారో.. అవే సమస్యగా మారాయి. మిగిలిందంతా హ్యాపీగానే సాగిపోయింది. మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇక, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించిన ఈ స్త్రీ శక్తి ఉచిత బస్సు వ్యవహారంపై శనివారం రాత్రి 10 గంటల సమయంలో సీఎం చంద్రబాబు తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. 30 గంటల్లో జరిగిన వ్యవహారాలను మహిళల ఫీడ్ బ్యాక్‌ను కూడా తెలుసుకున్నారు. మొత్తంగా 12 లక్షల మంది మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారని అధికారులు వివరించారు. అదేసమయంలో తమకు ఎదురైన సమస్యలు, మహిళల డిమాండ్లను కూడా సీఎం ముందు పెట్టారు. వీటిపై స్పందించిన సీఎం.. వెంటనే కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇక, నుంచి ఘాట్ రోడ్లలో ప్రయాణించే బస్సుల్లోనూ మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించాలని సీఎం ఆదేశించారు. అయితే, తిరుమల, అన్నవరం వంటి ఆలయాల ఘాట్ రోడ్ల విషయంలో మాత్రం ఆలయ బోర్డులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో ఎక్కడ ఘాట్ ఉన్నా ఉచితంగా అనుమతించాలని సీఎం ఆదేశించారు. ఇక, గుర్తింపు కార్డులు ఒరిజినల్‌వి లేకపోయినా.. జిరాక్స్ కాపీలను అనుమతించేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫొటో కనిపించేలా ఉంటే వాటిని కూడా అనుమతించవచ్చని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో మొత్తంగా ఇప్పటి వరకు ఉన్న నిబంధనలను దాదాపు తీసేసినట్టు అయింది. ఇది మహిళలకు మరింత సంతోషం కలిగించే చర్యగా సీఎం చంద్రబాబు చెప్పారులేకుండా చూడాల్సింది పోయి బురద రాజకీయాల కోసం..కృష్ణ గోదావరి నదుల వరద నీటికి సముద్రంలోకి వదులుతున్నారని మండిపడ్డారు.

# బీజేపీకో న్యాయం మాకో న్యాయమా?

బీజేపీ చెప్పుచేతల్లో ఈసీ నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. ఈసీ ఓట్ల చోరీచేస్తోందని ఆరోపించారు.నేను ప్రెస్ మీట్ పెడితే అడివిట్ అడుగుతున్న ఈసీ.. బీజేపీ నేతలు ప్రెస్ మీట్ పెడితే మాత్రం అఫిడవిట్ కోరడం లేదని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో చేపట్టిన ఎస్ఐఆర్, ఓటు చోరీకి వ్యతిరేకంగా ఇవాళ బిహార్ లోని సాస్రామ్ లో ఓట్ అధికార్ యాత్ర ప్రారంభించిన రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడారు. బిహార్ లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలురంగును బయటపెడతామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఓటు చోరీ జరుగుతోందని దీన్ని అడ్డుకుని తీరుతామన్నారు.కర్ణాటకలోని మహదేవ్ పూరలో లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయి. మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లను సృష్టించారు. బిహార్ లోనూ ఓటు చోరీకి పాల్పడి అక్రమంగా గెలవాలని బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈసీని వీడియో క్లిప్పింగ్ లు అడిగినా ఇవ్వడం లేదని ఆరోపించారు. పేదల దగ్గరున్న బలం ఓటు ఒక్కటేనని మీ ఓట్లను దొంగిలించి, ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తారన్ని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసమే తాము ఈ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. కులగణనపై మోదీ చేసిన ప్రకటనలో నిబద్ధత లేదనీ కులగణన చేయాలని మేం పార్లమెంట్ లో పట్టుబట్టాం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని బద్దలు కొడతామన్నారు. బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని మరోసారి స్పష్టం చేశారు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ద్వారా ఉన్న ఓటర్లను తొలగించి కొత్త వారిని చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, దేశం ఎక్కడ ఓట్ల చోరీ జరిగినా అడ్డుకుంటామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బీజేపీ నేతలు ప్రెస్‌మీట్ పెడితే ఈసీ అఫిడవిట్ అడగలేదని, తాను ప్రెస్‌మీట్ పెడితే అఫిడవిట్ ఈసీ అడుగుతోందని విమర్శించారు. ఓటర్ల డేటాను అడిగినా ఈసీ ఇంతవరకూ ఇవ్వలేదని ధ్వజమెత్తారు రాహుల్. మీ ఓట్లను దొంగిలించి.. ఎన్నికల్లో గెలిచి దేశ సంపదను సంపన్నులకు అందిస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో చేస్తున్న ఎస్ఐఆర్ అసలు రంగు బయటపెడతామని రాహుల్ హెచ్చరించారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం( ఆగస్టు 15వ తేదీ) మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం.

## ఆర్ అండ్ బి ,కార్పొరేషన్ మధ్యలో శిథిలమైన రోడ్డు పట్టించుకోని అధికారులు

ఇబ్బంది పడుతున్న ప్రజలు



కర్నూలు రూరల్ ఆగస్టు 17 యువతరం న్యూస్: కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని నగర నడిబొడ్డులో ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కనే రోడ్డు గుంతలు బడి శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ సిపిఎం పార్టీ బృందం సమస్యను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు. 42 వార్డు పార్టీ కార్యదర్శి సి.చలపతి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రధానమైన ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ రోడ్డు పక్కన ఉండే లింకు రోడ్డుకు మధ్యలో ఉండే భాగము శిథిలమై గుంతలు బడి వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు ఇది ఆర్ అండ్ బి వాళ్లకు సంబంధం లేదని ఇది మున్సిపాలిటీ వాళ్లే వేయాలని ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం తప్ప సమస్యను పరిష్కరించడం లేదని దాని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆర్ అండ్ బి అధికారులు మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్. రాధాకృష్ణ. ఆనంద్ బాబు. గురు శేఖర్, ప్రభాకర్ , యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ సేవలు అభినందనీయం

రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



కర్నూల్ టౌన్ ఆగస్టు 17 యువతరం న్యూస్: కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సపోర్టర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సొసైటీ తరుపున ముస్లిం మైనారిటీలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ రుణాలు చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రుణ గ్రహీతలు తమ వ్యాపారాభివృద్ధితో పాటు పిల్లల చదువు, నైపుణ్యాభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి







కర్నూలు క్రైమ్ ఆగష్టు 17 యువతరం న్యూస్: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## విద్యార్థి మరియు ప్రజా సంఘాల హక్కులను హరించే ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలి

ఆర్ సి .నెంబర్ - 30/67/2025 డెటెడ్ (01-08-2025) ఆదేశాలను ప్రభుత్వం రద్దు చేయాలి

విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా ఉండేందుకే పాఠశాలల్లోకి ప్రజా సంఘాల ప్రవేశాన్ని నారా లోకేష్ నిషేధించడం



యస్సీ ,యస్టీ ,బీసీ ,మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి

కర్నూల్ వైద్యం రాష్ట్ర 17 యువతరం న్యూస్: పాఠశాల ఆవరణలోకి విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం రద్దు చేసుకోవాలని యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను బయటకు రాకుండా చేయాలన్నా కుట్రతోనే ప్రభుత్వం ఇలాంటి నియంతృత్వ పోకడలతో ఆదేశాలు జారీ చేసిందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు నారా లోకేష్ విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతూ సమస్యలపై గట్టిగా పోరాడండి అంటూ అందరిని ప్రోత్సహించి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత నియంతృత్వ ధోరణితో హక్కులను కాలరాస్తూ జారీ చేసిన ఆదేశాలను చూస్తే కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగా పాలనను సాగిస్తుంది అని ఆమె తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే జీ.వో లు తీసుకువస్తే విద్యార్థి ప్రజా సంఘాలు స్వాగతిస్తారు కానీ ఇలాంటి పనికిరాని జీ.వో లను,ఆదేశాలనుహర్షించరు పి ఆమె అన్నారు. విద్యార్థి మరియు ప్రజా సంఘాల హక్కులను హరించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్యవేదిక రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలు ఈడిగ భారతమ్మ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ,జిల్లా ఉపాధ్యక్షురాలు హుస్సేన్ బి ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షురాలు ఎలిశమ్మ ఎమ్మిగనూరు మండల అధ్యక్షురాలు ఈరమ్మ,గోనెగండ్ల మండల అధ్యక్షురాలు ఖాసింబి పాల్గొన్నారు.

## షరీఫ్ నగర్ నందు బడి పక్కన మురుగు కాలువలు నిర్మించాలి

దంభోళం శ్రీనివాసరావు సిపిఐ



కర్నూలు క్రీడలు ఆగస్టు 17 యువతరం న్యూస్: కల్లూరు ఏరియా వార్డులలో షరీఫ్ నగర్ రోడ్డు నందు బడి ప్రక్కన సిసి రోడ్డు నందు మురుగు కాలువ నిర్మించాలని ఆ ఏరియాలో పరిశీలించడం జరిగింది . ఈసందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళ శీ శ్రీనివాసరావు ఈ విధంగా అన్నారు. కర్నూలు నగరంలో 52 వార్డులు ఉన్నాయి. అందులో కల్లూరు ఏరియా వార్డులలో ముఖ్యంగా షరీఫ్ నగర్ వార్డ్ ఏరియా బడి పక్కన సందు అటువైపు వెంకటేశ్వర నగర్ ఉంది ఈ సందులో మురుగునీరు నిలిచి ఉంది. ఈ నీరు మురుగు కాలువ లేక ఎటు పోవడం లేదు ఇందువలన ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ఈ మార్గం గుండా బడి కివెళ్తుంటారు. ఈ మార్గంలోనే ఆటోలు స్కూటర్లు వెళుతుంటాయి పోతుంటాయి. ఆ సందర్భంలో కొందరు కింద పడటం మరికొందరికి ఆ మురుగునీరు మీద పడటం జరుగుతుంది. ఆ సందర్భంలో నీరు జనాల మీద పడడం జరుగుతుంటాయ ఆ నీరు మురుగునీరు కావడం వలన అందులోను నిలిచిన నీరు కావడం వలన పడిన వారికి చర్మ వ్యాధులు వస్తాయి ఈ మురుగునీరు ఉండడం వలన దోమలు ఈగలు అధికమవుతున్నాయి. ఆ సందర్భంలో అక్కడ నివసించే ప్రజలకు డెంగు, మలేరియా వివిధ జబ్బు బారిన పడుతున్నారాని, మరియొక సందర్భంలో మురుగునీరు ఇంటి గోడలపై పడుతున్నాయి దాని వలన గోడలు దెబ్బ తినడానికి కారణం అవుతుంది. కనుక తక్షణమే ఈ ఇక్కడి సమస్య తీరాలంటే డ్రైనేజీ కాలువ నిర్మించాలని మురుగునీరు పోవడానికి కాలువ నిర్మించి ఇక్కడి పేద ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని పత్రిక ముఖంగా దంభోళ శ్రీనివాసరావు కోరడమైనది. ఈ కార్యక్రమంలో షరీఫ్ నగర్ శాఖ కార్యదర్శి నూర్జహాన్ రబియా జరీనాబి మరియు ఏరియా ప్రజలు. వసంతమ్మ సులోచన జయలక్ష్మి లలిత ఎస్తేరమ్మ సుంకులమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి పై శ్రద్ధ లేని పాలకులు






నిధుల కోసం, నీళ్ల కోసం ఉద్యమిద్దాం

వి రాంభూపాల్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

కర్నూల్ టౌన్ ఆగస్టు 17 యువతరం న్యూస్: వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధిపై పాలకులకు ఎలాంటి శ్రద్ధ లేదని, ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు నీళ్లకై ఉద్యమిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూల్ నగరంలోని కార్మిక కర్షక భవన్లో సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్, రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ప్రధానంగా చర్చ వచ్చిన అంశం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అని, కానీ ఆ అభివృద్ధి పట్ల పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విభజన చట్టంలోని సెక్షన్ 44 లో స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం వెనకబడ్డ ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రోత్సహించాలని బుందేల?ండ్ ప్యాకేజీ ఇవ్వాలని కెపిబి తరహా 19 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేయాలని ఉన్న ఈ 12 సంవత్సరాల కాలంలో మాటల నీటి మూటలు తప్ప ఫలితం ఏమీ లేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ వెనకబడ్డ జిల్లాల్లోని 67% జనాభా ఉందని, 71% వ్యవసాయ సాగుభూమి ఉందన్నారు. అయితే కేవలం 17 శాతం భూమికి మాత్రమే సాగునీటి వనరులు ఉన్నాయన్నారు. సాగు భూమికి తగ్గ నీటి వనరులను కేటాయించడంలో పాలకులు విఫలం చెందారని, ఒకవైపు ప్రాంతం ఎడారిగా మారుతున్న, స్థానిక ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాలో బంగారం కంటే 150 రెట్లు ఎక్కువ విలువ ఉన్న పొలిటిన్ లభ్యమయ్యే అవకాశం ఉందని, రాయలసీమలోని ప్రాంతంలో 64 రకాల ఖనిజ వనరులు ఉన్నాయి అన్నట్లు పరిశోధనలో తేలిందన్నారు. వీటి బేస్ గా పరిశ్రమలు ఎందుకు పెట్టరాదని ప్రశ్నించారు. ఇప్పటికే డోన్ దగ్గర సున్నపు పరిశ్రమ, ఎమ్మిగనూరు దగ్గర చేనేత పరిశ్రమ, బేతంచర్ల దగ్గర నాపరాయి పరిశ్రమ, ఆదోనిలో మార్కెట్, ధర్మవరం దగ్గర హ్యాండ్లూమ్ లాంటి పరిశ్రమలు పెట్టి అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్న వాటిని అభివృద్ధి చేయడంలో మాకు పట్టదు అన్నట్లు పాలకుల వ్యవహారం ఉందన్నారు. నీళ్లు, నిధుల కోసం, వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త ప్రజలను కదిలించి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, జి రామకృష్ణ, టి రాముడు, కె.వి నారాయణ, ఎండి అంజిబాబు, నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు అరుణమ్మ, గురుశేఖర్, నగేష్, విజయ్, నాగన్న, మోహన్, వివిధ పట్టణ మండలాల నుండి హాజరైన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

















ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు

జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా

కీర్తన అనాథాశ్రమంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్నదాన కార్యక్రమం

సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

కర్నూలు ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్ : సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 69 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని వెంకటరమణ కాలనీ లో ఉన్న కీర్తన ఆనాథాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు పాణ్యం ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే పథకాన్ని సీనియర్ జర్నలిస్టు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఈ సభలో వారు మాట్లాడుతూ..జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి వారన్నారు. సమాజంలోని మారుమూల ప్రాంతంలో ఏమి జరిగినా ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడం లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాగే సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అయినా సమాజంలో ఇంకా అవినీతి, అక్రమాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వాటిపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం మీడియా పై ఉందన్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఇంత వరకు ప్రెస్ క్లబ్ లేక పోవడం అనేది విచారకరమన్నారు. ప్రస్తుతం తాత్కాలిక ప్రెస్ క్లబ్ కు రెండు రూముల ఇచ్చామని, శాశ్వత ప్రెస్ క్లబ్ కు కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే జగన్నాథగట్టులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సరైన రోడ్లు, మౌలిక సదుపాయాలు లేవని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు లేవని, ప్రభుత్వ జీవో రాగానే అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తామని చెప్పారు. 69 ఏళ్లుగా ఒక యూనియన్ పనిచేస్తుంది అంటే.. ఎంతో చరిత్ర ఉంటుందని, అంతటి చరిత్ర కలిగిన యూనియన్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులను ఐక్య పరచడంలో, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏపీయూడబ్ల్యూజే ముందుందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. అనంతరం 69వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను అనాథపిల్లల మధ్య కట్ చేశారు. పిల్లలకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఎన్వీ సుబ్బయ్య, సీనియర్ ఫోటో జర్నలిస్టు ఆంజనేయులు, సీనియర్ వీడియో జర్నలిస్టు చాంద్ భాష ను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వీడియో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున, హరి, ఫయాజ్, ఇంతియాజ్, సుధాకర్, ఫోటో జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్, అంజి, వీడియో జర్నలిస్టులు సురేష్, రెడ్డి, చెన్నయ్య, రఫీ, మద్దిలేటి, బాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేమడూరు లో శ్రీ కృష్ణ భగవానుడు ఊరేగింపు



కార్యక్రమం దిగ్విజయం.

నేటితో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి

కృష్ణం వందే జగద్గురుమ్

కర్నూల్ రూరల్ ఆగస్టు 17 యువతరం న్యూస్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రేమడూరు కల్లూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు కల్లూరు మండలం లోని రేమడూరు గ్రామం లోని పాత పంచాయితీ ఆఫీస్ వద్ద వేదిక నిర్మించి , కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 2 వ రోజు ఆగస్టు 17 న ఈ రోజు అనగా ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు పల్లకి పాత పంచాయతీ ఆఫీస్ దగ్గర నుంచి, కొత్త పంచాయతీ ఆఫీస్ వరకు వెళ్లడం, తిరిగి అదే రూట్ లో పాత పంచాయితీ ఆఫీస్ లోని కృష్ణ కొలువు వరకు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి.కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- రేమడూరు కల్లూరు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓబులేసు, పురుషోత్తం రెడ్డి, శేషయ్య, గంగన్న ,సుధాకర్, ఓబులేసు, చైతన్య, శివ, నాగ సుంకన్న, నరసింహ, మద్దిలేటి, లత, లక్ష్మి, సునీత, పద్మావతి, అనిత పాల్గొన్నారు.

# నాన్ స్టాప్ సర్వీసులో కూడా స్త్రీ శక్తి పథకం వర్తింపజేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్**



జమ్మలమడుగు ఆగస్టు 17 యువతరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణం నాన్ స్టాప్ సర్వీసులో కూడా వర్తింపజేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.ఆదివారం నాడు జమ్మలమడుగు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని దీనిని డివైఎఫ్ఐ గా స్వాగతిస్తున్నామని అయితే కొన్ని సర్వీసులకే పరిమితం చేయడంతో ముఖ్యంగా విద్యార్థినులు,మహిళలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు.ప్రధానంగా జమ్మలమడుగు నుండి ప్రొద్దుటూరు వైపు వెళ్ళే నానా స్టాప్ సర్వీసుకు స్త్రీ శక్తి పథకం వర్తించకపోవడంతో విద్యార్థినులు,కూలి పనులు చేసుకొని వెళ్ళే మహిళలకు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది అన్నారు.ఆ రూటు లో ప్రొద్దుటూరు లో ఇంజనీరింగ్,ఫార్మసీ, ఇనాట్మీడియట్ కాలేజీలు ఎక్కువగా ఉన్నాయని జమ్మలమడుగు నుండి వందల సంఖ్య లో విద్యార్థులు ప్రొద్దుటూరు కు చదువుకోవడానికి వెళుతున్నారని అలాగే కూలి పనులకు,జీవనోపాధి వ్యాపారాలకు వెళ్ళే మహిళలు కూడా ఎక్కువ సంఖ్య లో ఉన్నారని ఉద్యోగస్తులు కూడా వెళుతున్నారన్నారు.ఆర్డినరీ సర్వీసులు తక్కువ ఉన్నాయని అన్నారు.ఇటువంటి సందర్భంలో బస్సు సర్వీసుల సంఖ్య పెంచాలని అలాగే నానా స్టాప్ సర్వీసులలో కూడా పథకం వర్తింపజేయాలని కోరుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు సుబహాన్ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల్లో మార్పులు ఎవరు కోసం...?

**అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఎక్కడ?**

**సిఐటియు**



కొత్తపల్లి ఆగస్టు 17 యువతరం న్యూస్: కార్మిక చట్టాల్లో మార్పులను ఎవరికోసం తీసుకొస్తున్నారని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం జిల్లా నాయకులు డి రామ్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఆదివారం మండల కేంద్రంలోని కొత్తపల్లి లో సిఐటియు మండల మహాసభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు కార్మికులను బానిసలుగా మార్చి యజమానులకు కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలలో మార్పులు తీసుకొని వస్తే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు అసంఘటిత రంగ కార్మికులకు ఏర్పాటు చేస్తామన్న సంక్షేమ బోర్డు ఏమైందని ప్రశ్నించారు ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్ మెంట్ స్కీం పేరుతో కొత్తగా ఉద్యోగంలో చేరిన వేతనాన్ని ఏమాత్రం పెంచకుండా రిటైర్మెంట్ వరకు అదే వేతనం కొనసాగించడం, వేతనం పెంచమని అడిగే హక్కును లేకుండా చేయడం దుర్మార్గమన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను కుదిస్తుందని ఆరోపించారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్కీం వర్కర్ల సమస్యలు ఏమాత్రం పరిష్కరించకుండా వివిధ యాప్ల పేరుతోటి పని భారాన్ని పెంచి మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రతికటించేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం సిఐటియు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా కలాం కార్యదర్శిగా దినేష్ ఉపాధ్యక్షులుగా శేఖర్ శ్రీదేవి సహాయ కార్యదర్శులుగా హరిత ఉమామహేశ్వరి కోశాధికారిగా అబ్దుల్ రెహమాన్ లతో పాటు కమిటీ సభ్యులుగా రాజారావు హనుమంతు దుర్గం అబ్దుల్ రెహ్మాన్ సుగుణమ్మ నాగేశ్వరమ్మ రవి విజయుడు లలితమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ సహాయ కార్యదర్శి స్వాములు అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం వివో ఏ ఆటో కార్మికులు స్వచ్ఛభారత్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# అడవి పందులు విధ్వంసం రైతులకు తీవ్ర నష్టం

కొత్తపల్లి ఆగస్టు 17 యువతరం న్యూస్: నల్లమల అటవీ ప్రాంత పరిసర గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటలపై అడవి పందులు దాడి చేసి పంటను ధ్వంసంశ చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు పంట చుట్టూ చీరలు కట్టడం, మైకులు ఏర్పాటు చేసేందుకు అదనంగా సాగు ఖర్చు పెరుగుతోంది ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల్లో అటవీ ప్రాంతానికి సమీపంలో 10 వేల ఎకరాలకు పైగానే మొక్కజొన్న పంటను సాగు చేశారు. పంట కంకి ఆరంభ దశలో ఉంది. దాంతో అడవీ పందుల ఆకలి తీర్చుకునేందుకు పంటల పై ధ్వంసం చేస్తున్నాయి ఆత్మకూరు మండలంలోని కొత్తరామాపురం,ఇందిరేశ్వరం, నల్లకాలువ, బాపనంతాపురం, కొట్టాల చెరువు, కొత్తపల్లి, మండలంలోని గువ్వలకుంట్ల, కొత్తపల్లి, శివపురం, సింగరాజుపల్లి, పెద్దగుమ్మడాపురం, ముసలిమ దుగు,ఎర్రమఠం, పాతమాడుగుల, కపిలేశ్వరం గ్రామాల్లో సాగు చేసిన పంటల పై ఆడవి పంటల దాడి అధికమయ్యింది అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పెద్దగుమ్మడాపురంలో 100 ఎకరాల్లో దాడి:**

గత వారం రోజుల వ్యవధిలోనే 100 ఎకరాలకు పైగనే పంటను ధ్వంసం చేశాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం అర్ధరాత్రి భారీ గుంపు పంటల పై దాడి చేయడంతో పంటలు ధ్వంసమయ్యాయి. దాంతో రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో అటవీ శాఖ అధికారులు నామమాత్రంగా పంటను పరిశీలించి వెళ్లిపొయ్యారు. ఎటువంటి భరోసాను ఇవ్వలేదని, అటవీ శాఖ అధికారులు పంటలకు రక్షణ కల్పించాలని లేదంటే ఆందోళన చేపడుతామని రైతులు చెబుతున్నారు.



# కోసిగిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణీలకు, రోగులకు పాలు, పండ్లు, బెడ్లు పంపిణీ**

**ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ నాయకులు సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం**

**కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం**

**ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్**

**కోసిగిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**







కోసిగి యువతరం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోసిగి మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్ ఆధ్వర్యంలో కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, గర్భిణీలు, రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఏపీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరామ్,కోసిగి మండల గౌరవ అధ్యక్షులు గడ్డం ఈరన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆదివారం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీలు ,బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు , పాలు పంపిణీ చేశారు... అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎస్సై హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ నాకుతెలిసి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే సంఘమే బలంగా కనిపిస్తోందని రాష్ట్రంలోనూ, జిల్లాలలోనూ కోసిగి మండలంలో కూడా యూనియన్ బలంగా ఉందన్నారు. అలాగే మారుమూల గ్రామంలో ఏమి జరిగిన ప్రపంచానికి తెలియజేసే వారే జర్నలిస్టులని ఆయన అన్నారు.ఉద్యోగులు జీతాలు తీసుకొని పనిచేస్తారని జర్నలిస్టులు జీతభత్యాలు సంస్థలు ఇవ్వకున్నా కూడా ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం జర్నలిస్టులు పోరాడుతున్నారన్నారు.... ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన 10 ఏళ్ల తర్వాత మొదటగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఆవిర్భవించిందని దేశంలో ఐజేయు (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) అనుబంధంగా పనిచేస్తున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రంలో జర్నలిస్టులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడేది ఏపీయూడబ్ల్యూజే అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వం అక్రిడేషన్లను త్వరగా మంజూరు చేసి ,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ బడులలో ఉచిత విద్య, జర్నలిస్టులకు ప్రభుత్వమే వేతనాలు అందించాలని, అలాగే జర్నలిస్టులకు బీమా పథకం హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సరస్వతి, ఆసుపత్రి సిబ్బంది మరియు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు ప్రవీణ్ కుమార్, సతీష్, మహమ్మద్, రంగస్వామి, లక్ష్మన్న, మహమ్మద్ యూసుఫ్, ఉమామహేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో పాములపాడులో "బాబు షూరిటీ -మోసం గ్యారంటీ"




**ఇంటింటి ప్రచారం టీ.నాగరాజు(వైసీపీ మండల కన్వీనర్), సయ్యద్ ముర్తుజాఅలీ (మండల కో ఆప్టెడ్ మెంబర్)**





పాములపాడు ఆగస్టు 17 యువతరం న్యూస్: పాములపాడు మండల కేంద్రంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్-టిఎన్ఆర్.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ ల ఆధ్వర్యంలో "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా గ్రామ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ టి.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచారన్నారు. ఉచిత ఇసుక ఇస్తామని కేవలం వారి నాయకులకు కాంట్రాక్టర్లు అప్పజెప్పారని అన్నారు. ఇప్పుడు టన్ను ఇసుక 1100 రూపాయలు ఉందన్నారు. తల్లికి వందనం పథకంలో కూడా కొంతమందికి మాత్రమే అందించారన్నారు. రైతు భరోసా కూడా కొంతమంది రైతులకే డబ్బులు పడ్డాయని ఇంకా ఉచిత సబ్సిడీ ఎవరికి ఇస్తున్నారో కూడా అర్థం కావడం లేదని అన్నారు.లిమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఆటో స్టాండ్లు, క్యాబ్ స్టాండ్లు వెలవెల పోతున్నాయని, క్యాబ్ వాలాల, ఆటో వాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వైయస్సార్సీపి మండల కన్వీనర్ టి.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి లు అన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించడంతో ఆ ప్రభావం క్యాబ్ లపై,ఆటోలపై, పడిందన్నారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆటో స్టాండ్లు, క్యాబ్ ల స్టాండ్లు వెలవెలబోయాయన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం కారణంగా క్యాబ్ ల,ఆటోల యజమానులు, డ్రైవర్లను ఇరుకున పడేసిందన్నారు. ఆటోలు, క్యాబ్ లు అద్దెకు తీసుకుని తిప్పే వారికి కనీసం అద్దె చెల్లించడానికి కూడా కిరాయి రాని పరిస్థితి నెలకొందన్నారు. క్యాబ్ డ్రైవర్లు మూడు నెలల ఒకసారి ప్రభుత్వానికి 8700/- రూపాయలు రోడ్డు టాక్స్ కడుతున్నారని, కనుక ఈ టాక్స్ ను కూడా తగ్గించాలన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో తమ పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని, తబకు ఆర్థిక చేయూత అందించాలని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు కోరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జంషీర్, ముర్తుజావలి, సయ్యద్.రసూల్, ఎస్.సుకుర్ భాష, ఆదం భాష, మౌలాలి, మక్బూల్ భాష, శంకర్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

**తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్**



కర్నూలు క్రీడలు ఆగస్టు 17 యువతరం న్యూస్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని రాష్ట్ర తెలుగుయువత ప్రధానకార్యదర్శి ప్రభాకర్ యాదవ్ అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. వేలాది భక్తులు హాజరై శ్రీకృష్ణ భగవానునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించిన అనంతరం దేవాలయ పరిసరాల్లో పేరుకుపోయిన భోజనాల ప్లేట్లు, గ్లాసులు, ఇతరత్రా పదార్థాలను ప్రభాకర్ యాదవ్ స్వయంగా శుభ్రం చేశారు. పండుగ నిర్వహణ పట్ల ఎంత బాధ్యతగా వ్యవహరించామో, పరిసరాల పరిశుభ్రత పట్ల అంతే బాధ్యతగా వ్యవహరించడమే తమ ఉద్దేశ్యమని ప్రభాకర్ యాదవ్ అన్నారు.

# ఘనంగా,పల్లె ఉమా జయంతి






అమడగూరు ఆగస్టు 17 యువతరం న్యూస్: ఆమడగూరు, మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పల్లె ఉమా చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు అనంతరం మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మరియు కాలే నాయక్, మాట్లాడుతూ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా ఎంతో మందికి ఆదర్శమని ఎంతోమంది కార్యకర్తలకు నాయకులకు అండదండగా నిలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యా వ్యవస్థలోనూ అటు రాజకీయ రంగంలోనూ ప్రజలకు అన్నదండలుగా నిలిచి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగ నిలిచిపోయిన వ్యక్తి మన పల్లె ఉమా గారు అని నాయకులు, కార్యకర్తలు అభిమానులు గుర్తు చేసుకున్నారు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె సతీమణి పల్లె ఉమా జయంతి వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్, కాలేనాయక్, కుమార్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, ఏ రామాంజులు, రాజారెడ్డి, బోడెప్ప, ఓలిపి కిష్టప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త కు అండగా ఉంటాం

**ఆర్థిక సహాయం అందించిన నాయకులు**



దేవనకొండ ఆగస్టు 17 యువతరం న్యూస్: మండల పరిధిలోని స్థానిక బీసీ కాలనీ నందు టిడిపి కార్యకర్త పూడు కేశన్న (60) అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు ఆదివారం బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, బండ్లయ్య,మస్తాన్, సుభాన్, రాముడు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులకు మనోధైర్యం దించారు. ప్రతి టిడిపి కార్యకర్తకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**బుక్కరాయసముద్రం జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని రవి నాయుడు**



బుక్కరాయసముద్రం ఆగష్టు 17 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం మండలం రవి నాయుడు విలేకరుల సమావేశంలో జూనియర్ ఎన్టీఆర్ అన్న పైన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అనుచిత వాక్యలు ఖండిస్తూ నాలుగు గోడల మధ్యలో క్షమాపణ చెప్పితే ఎన్టీఆర్ ఫ్యాన్స్ అంతా ఒప్పుకోము మీరు అందరు మధ్యలో వచ్చి మా అన్న జూనియర్ ఎన్టీఆర్ కి క్షమాపణ చెప్పాలి లేదంటే అనంతపురం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అంతా కలిసి ధర్నా చేస్తాము లేదంటే మీ ఇల్లు ముట్టడిస్తాము అని రవి నాయుడు మరియు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తెలియజేయడం జరిగింది.

# టిడిపి నాయకుడు నాగేంద్ర పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి**



బుక్కరాసముద్రం ఆగస్టు 17 యువతరం న్యూస్: అనారోగ్యంతో మరణించిన సిద్దారంపురం టీడీపీ ఎంపీటీసీ భర్త సాకే నాగేంద్ర గారి పార్థివాదేహానికి పూలమాల నివాళులు అర్పించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి బుక్కరాయసముద్రం మండలం లో సిద్దారంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సాకే నాగలక్ష్మి భర్త సాకే నాగేంద్ర అనారోగ్యంతో మరణించినరు. సాకే నాగేంద్ర పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్ ,మాజీసర్పంచ్ లక్ష్మి నారాయణ , యస్ నారాయణ స్వామి, సింగల్ విండో అధ్యక్షులు కేశన్న, సిద్దారంపురం సాగునీటి సంఘము అధ్యక్షులు కలుగురి పెద్ద శివయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతరం న్యూస్
The Voice of youth
సోమవారం 18-08-2025

# ఘనంగా నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవం

### కారంపూడి మండల కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం ర్యాలీ.




కారంపూడి ఆగస్టు 17యువతరం న్యూస్:ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69వ వ్యవస్థాపక దినోత్సవం ఏపీయూడబ్ల్యూజే కారంపూడి శాఖ నాయకత్వం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్వర్గీయ మానికొండ చలపతిరావు ఆధ్వర్యంలో (1957) ఏర్పాటైన ఏపీయూడబ్ల్యూజే యూనియన్ , ఈ నెల 17వ తేదీకి 69 వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోనున్నది. ఆరు దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న, యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని, కారంపూడి ఏపీడబ్ల్యూజే ఆధ్వర్య లో చెక్ పోస్ట్ సెంటర్ నుండి నాగులేరు బ్రిడ్జి వాగు ర్యాలీ విజయవంతం జరిగింది. వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీలో పల్నాడు జిల్లా కోశాధికారి వెంకటప్పయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేంద్ర, మండల అధ్యక్షుడు బాణావత్ రాజేష్ నాయక్, కార్యదర్శి అల్లి కరుణాకర్, కోశాధికారి కల్లూరి గోపి, పత్రిసురేష్, మనం జానీ భాష, ముగ్బుల్ జానీ భాష, భవిరిశెట్టి రామారావు, సూరేపల్లి కోటేశ్వరరావు, సముద్రాల సాయి, సూరే వెంకట నాగేశ్వరరావు, మణికుమార్, అనిల్, రవితేజ, వరప్రసాద్ ,చిన్న వెంకటేశ్వర్లు, శీను నాయక్, మిరియాల శీను, వెంకటేష్, వెంకట్రావు మరియు మండల కేంద్రంలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి



అమడగూరు ఆగస్టు 17 యువతరం న్యూస్: అమడగూరు మండల,తెలుగుదేశం సీనియర్ నాయకుడు, పార్టీ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పెనుగొండ శాసనసభ్యులు బీసీ సంక్షేమ చేనేత బౌలి శాఖ మంత్రి సవితమ్మ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశాడు అనంతరం ఆయన మంత్రితో మాట్లాడుతూ మండలంలోని బీసీ కులాల వారు అనేక సంఖ్యలో ఉన్నారని మండల వ్యాప్తంగా ఏడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి బీసీ హాస్టల్ వసతి లేనందువలన కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అమడగూరుగాని లేదా జెకేపల్లి పంచాయతీలోగాని బీసీ హాస్టల్ ఒకటి మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు మంత్రి స్పందిస్తూ పై అధికారులకు తెలియపరచి బీసీ హాస్టల్ మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు ఆయనతోపాటు మండల గ్రామస్తులు పాపన్న ఆంజనేయులు తదితరులు వెళ్లినట్లు తెలిపారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రకటించిన ప్రకారం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుంది.కలెక్టరేట్తో పాటు జిల్లాలోని అన్ని మండల, మునిసిపల్, డివిజనల్ కార్యాలయాల్లోనూ ఈ వేదిక ఏర్పాటు కానుందని ఆమె తెలిపారు.అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి హాజరు కాలేని వారు తమ అర్జీలను ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు.అదే విధంగా, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌కి కాల్ చేసే అవకాశం కూడా కల్పించినట్లు పేర్కొన్నారు."ఈ అవకాశాన్ని అర్జీదారులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలి" అని కలెక్టర్ విజయ క్రిష్ణన్ సూచించారు.

## ప్రజాస్వామ్యం సవాళ్ల ముందర...

యర్రగుంట్ల ఆగస్టు 17 యువతరం న్యూస్ ప్రతినిధి: ఈసీ ప్రకటన ప్రజాస్వామ్యానికి వెన్నుదన్నుగా ఉంది అనిపించలేదు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అనేది భారతదేశానికి ఉన్న గౌరవం. ప్రతి ఐదేళ్లకోసారి కోట్లాది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడం మన దేశ ప్రజాస్వామ్య బలం. అయితే నేడు జరుగుతున్న పరిణామాలు, ఎన్నికల సంఘం తీరు, ఎన్నికల నిర్వహణ విధానం చూస్తే ప్రజాస్వామ్యం గంభీరమైన సవాళ్లను ఎదుర్కొంటుందనే అనిపిస్తోంది. ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్య పండుగ. కానీ ఈ పండుగలో ప్రజల విశ్వాసం నశిస్తే, అది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకర సంకేతం. ఇటీవలి కాలంలో ఎన్నికల ప్రక్రియలో గమనిస్తున్న కొన్ని అంశాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. ఓటర్ల జాబితా గందరగోళాలు అర్హులైన చాలామంది ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోవడం, మరికొందరి పేర్లు పునరావృతం కావడం వంటి లోపాలు తరచూ బయటపడుతున్నాయి. డబ్బు, మద్యం ప్రభావం ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలను పంచడం బహిరంగ రహస్యంగా మారింది. పాక్షికత ఆరోపణలు ఎన్నికల సంఘం తటస్థత, స్వతంత్రతపై అనేక ప్రశ్నలు లేవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అధికార పార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్టుగా అనిపించడం ప్రజలలో అనుమానాలు రేకెత్తిస్తోంది. స్వేచ్ఛ కోల్పోతున్న ఓటు హక్కు కొన్నిచోట్ల బలప్రయోగం, బెదిరింపులు, రిగ్గింగ్ ఆరోపణలు వెలువడుతుండటం ప్రజాస్వామ్యాన్ని మరింత బలహీనపరుస్తోంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు జరిపేయడం కాదు. అది ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం, సమానత్వం, పారదర్శకత, న్యాయం అనే మూల్యాలను కాపాడుకోవడమే. ఇవన్నీ క్రమంగా దెబ్బతింటే దేశం అనే ఆత్మనే ప్రమాదంలోకి నెట్టినట్టే అవుతుంది. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా, స్వతంత్రంగా, నిష్పాక్షికంగా ఉండాలి. ప్రజలు స్వేచ్ఛగా, భయపడి కాకుండా, తమ మనసులోని అభిప్రాయాన్ని బల్లెట్ లేదా ఈవీఎం ద్వారా వ్యక్తం చేయగలగాలి. ఈ రోజు పరిస్థితులను పక్కనబెట్టి కేవలం రాజకీయ లాభనష్టాల కోణంలో చూసుకుంటే, రేపటి తరాలకు ఒక నిజమైన ప్రజాస్వామ్య వారసత్వాన్ని అందించడం అసాధ్యం అవుతుంది.

## ఘనంగా ఏపియూడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం

### పాఠశాలలో మొక్కలు నాటిన విలేఖరుల బృందం



ఉత్తరాంధ్ర ప్రతినిధి 17 యువతరం న్యూస్: చోడవరంలో ఆదివారం విలేఖరుల జాతీయ సంఘం (ఏ.పి.యూ.డబ్ల్యూ.జె) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏ.పి.యూ.డబ్ల్యూ.జె చోడవరం సంఘం అధ్యక్షుడు డి.వి.ఎం.నాయుడు అధ్వర్యంలో విలేఖరుల బృందం కె.కోలనీ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు నాయుడు మాట్లాడుతూ విలేఖరుల సంక్షేమానికి, వారి హక్కులు కాపాడేందుకు సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి వుందని తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు, ఇళ్ళ స్థలాలు సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు వేపాడ జోజి, కోవెల శ్రీనివాసరావు, ప్రగడ శ్రీనివాసరావు, పుట్టా శ్రీనివాసరావు, కొప్పాక భాస్కర్, నైదాన రాజగోపాల్, దేవరపల్లి నవ కుమార్, వేగి మహాలక్ష్మి నాయుడు, డి.వి.సత్యనారాయణ, సానా సతీష్, శ్రీనాధు వెంకట రఘు, పి.వి.సత్యనారాయణమూర్తి, కె.కోలనీ పాఠశాల ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ నేమాల హరి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం లో మంచ నాగ మల్లేశ్వరి ఘాటు విమర్శలు



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మంచ నాగ మల్లేశ్వరి ఆదివారం ఒక పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దారుణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి నేతలు అధికారం, డబ్బు, అహంకారంతో రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలు కోన రవికుమార్, నజీర్ అహ్మద్ లపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోకుండా టిడిపి నేతలను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు తక్షణమే సమాధానం చెప్పాలి. మహిళలపై దారుణాలు జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు.ఆముదాలవలస ఎమ్మెల్యే కోన రవికుమార్ అర్ధరాత్రి వీడియో కాల్స్, స్క్రీన్‌షాట్లు బయటకు రావడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టిడిపి మహిళా నాయకురాలు షేక్ సూఫియా ఆత్మహత్య యత్నం కూడా దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. "మహిళలకు రక్షణ కల్పించాల్సిన హోం మంత్రే మౌనం వహించడం బాధాకరం. రాష్ట్రంలోని రెండు కోట్ల మహిళలు రాబోయే రోజుల్లో మీ అందరికీ తగిన సమాధానం చెబుతారు" అని మంచ నాగ మల్లేశ్వరి హెచ్చరించారు.

## "యాడికి కాలువకు" జలహారతి కార్యక్రమం నిర్వహించిన తాడిపత్రి శాసనసభ్యులు "జె.సి. అస్మిత్ రెడ్డి



యాడికి ఆగస్టు 17 యువతరం న్యూస్: మండల కేంద్రమైన యాడికిలో ఇటీవల కురిసిన వర్షాలకు యాడికి కాలువకు నీరు రావడంతో తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కాలువను పరిశీలించడం జరిగినది. అనంతరం స్థానిక మహిళలతో కాలువకు జలహారతి కార్యక్రమాన్ని శాసనసభ్యులు అస్మిత్ రెడ్డి నిర్వహించారు. యాడికి కాల్వకు నీరు రావడంతో స్థానిక రైతులు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆనందం వ్యక్తం చేసినారు తాడిపత్రి శాసనసభ్యులు సొంత నిధులతో కాలువలో పూడికతీత పనులు నిర్వహించడంతో వర్షాలకు కాలువలో నీరు పారుచున్నాయని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా తాడిపత్రి శాసనసభ్యులు అస్మిత్ రెడ్డి కి యాడికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, దామినేని నరసింహ చౌదరి, విజన్ విశ్వనాథ్, శేఖర్, వెంకటేష్, సుభహాన్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి ఆగస్టు 17 యువతరం న్యూస్: యాడికి మండలం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో చారుగుండ్ల నరసింహులు,భార్య ఓబులమ్మ వీరిద్దరి 5వ వర్ధంతి నిమిత్తమై వారి కుమారుడు ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయించాడు.వారి కుమారుడు చారుగుండ్ల వెంకటరమణ, కోడలు లక్ష్మీదేవి, మనవడు యగ్నేశ్వర, మనవరాలు శాంతి శ్రీ వీరి కుటుంబమంతా కలిసి ఆశ్రమంలోని వారికి భోజనాలు వడ్డించారు. తన తల్లిదండ్రులిద్దరి జ్ఞాపకార్థమై ఈ విధంగా ఆశ్రమంలో ఉంటున్న పెద్దలను నా తల్లిదండ్రులగా భావించి, అన్నదానము చేయడం ద్వారా పెద్దల ఆశీస్సులు ఎల్లప్పుడూ మాకు ఉంటాయని మా ఆకాంక్ష. ఇలాగ మా కుటుంబమంతా కలిసి పెద్దలకు భోజనం వడ్డించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. అంతేకాకుండా మాకు మంచి విందు ఏర్పాటు చేసినందుకు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాత సుఖీభవ పథకం రైతుల రుణ సహాయంపై కృతజ్ఞత ర్యాలీ లో పాల్గొన్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి







డోన్ ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ ద్వారా ప్రతి రైతుకు రూ:20,000 సహాయం విడుదల చేసినందుకు కృతజ్ఞత తెలియజేసే ఉద్దేశ్యంతో ఆదోని పట్టణంలో భారీ "ట్రాక్టర్ ర్యాలీ" ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుండి బీమాస్ సర్కిల్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆదోని అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు,యువ నాయకులు భూపాల్ చౌదరి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ, యువ నాయకులు మారుతి నాయుడు,ఆదోని జనసేనా నాయకులు మల్లప్ప, రాష్ట్ర కురవ/కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి,రైతులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి



యాడికి ఆగస్టు 17 యువతరం న్యూస్: మండల కేంద్రమైన యాడికి లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం తాడిపత్రి శాసనసభ్యులు "జె.సి.అస్మిత్ రెడ్డి" తనిఖీ చేసి ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారునికి ఆదేశించడం జరిగినది. ఆసుపత్రి నందు పనులు పూర్తయిన తర్వాత ఆసుపత్రి లోపల, ఆసుపత్రి ప్రాంగణం నందు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులకు తెలిపారు. పనికిరాని వస్తువులు సమయం అయిపోయిన మందులను ఎప్పటికప్పుడు ఒక రూములో వేయాలని ఆసుపత్రిలో పనులు జరుగుతున్న సమయంలో విలువైన వైద్య పరికరాలు భద్రపరచాలని వైద్యుల పైన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లక్షలు విలువైన పరికరాలు దుమ్ము దూళితో పాడవుతాయి కాబట్టి మరీ మనము కొత్త పరికరాలు కావాలంటే చాలా ఇబ్బందులు పడతామని వైద్యులకు తెలిపారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిన వైద్యశాలను పరిశీలించి గతంలో ఎంత మేరకు నిధులు విడుదల అయ్యాయి అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ

### బీసీల హక్కుల సాధనకై మేము సైతం



ప్యాపిలి టౌన్ ఆగస్టు 17 యువతరం న్యూస్: బీసీల హక్కుల సాధనకై నేడు, రేపు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కర్నూలు, నంద్యాల ఉభయ జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి ప్యాపిలి మండల బిసి సంఘమ్ నాయకులు రామ్మోహన్ యాదవ్,సుంకరి నాగేశ్వరరావు యాదవ్,దామోదర్ నాయుడు,మధుశేఖర్ తదితరులు ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా రామ్మోహన్ యాదవ్, సుంకరి నాగేశ్వరరావు యాదవ్ లు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన

### నంద్యాల కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు 08514-293903

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో ఆగస్టు 17 యువతరం న్యూస్: జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం నంద్యాల కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 08514-293903 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కంట్రోల్ రూమ్ 24-7 ప్రకారం పనిచేస్తుందన్నారు. ఏదేని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రైతులు వారికి సంబంధించిన పంటలు, ధాన్యము, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు... ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యశాఖాధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 18న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికఅర్జీల


### పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: ఈ నెల 18న సోమవారం ఉదయం 9.30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోకుల కృష్ణ గోపాలకృష్ణ వేషధారణలో రియాన్ష్ మిహిరాన్





అనంతపురం ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: శ్రీ కృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు, ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నవాళ్లు తమ బిడ్డలను కన్నయ్య వేషధారణతో అలంకరించి మురిసిపోతారు. ఇదే నేపథ్యంలో బెల్జియంలో జానగాని భరద్వాజ్ , శ్వేత దంపతుల కుమారుడు రియాన్ష్ మిహిరాన్ కు కృష్ణుడు వేషధారణ వేసి బెల్జియం దేశంలో సందడి చేశారు. ఆ వేషధారణలో ఉన్న తమ బిడ్డని తల్లిదండ్రులు చూసి మురిసిపోయారు. మన పండగలను సంస్కృతి సాంప్రదాయాలను ఇతర దేశాలలో కూడా తెలియజేయాలని ఈ వేషధారణతో చూపారు.

# యూరియా కోసం ఎందుకీ హైరానా?







## రైతుల అవగాహన రాహిత్యమా, ప్రభుత్వాల వైఫల్యమా - ప్రత్యామ్నాయం లేదా?

అనంతపురం ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: భారతీయ వ్యవసాయ రంగాన్ని నేటికీ తీవ్రంగా వేధిస్తున్న సమస్య యూరియా కొరత. ప్రతి సారి సీజన్ వచ్చిందంటే చాలు రైతులు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార కేంద్రాల ముందు కిలోమీటర్ల మేర క్యూలో నిలబడి, రాత్రంతా మెలకువలగా ఉండి యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి, ఇది ఇప్పటి సమస్య కాదు ప్రతి సారి పునరావృతం అయ్యే పరిస్థితి. ఇది కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు, దేశ ఆహార భద్రతకు, ఆర్థిక స్థితిగతులకు, పర్యావరణానికి పెనుముప్పుగా పరిగణించబడే సమస్యగా మారింది.కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే భూమిలో జీవ కణాలను క్షీణింపజేసే, మట్టిని నిస్సారంగా మార్చి నీటిని కలుషితం చేసి, గాలిని విషపూరితం చేసే యూరియాకి ఎందుకంత డిమాండ్?ఇది రైతు అవగాహన లోపమా? లేక ప్రభుత్వాల విధాన వైఫల్యమా? యూరియాకు అంత డిమాండ్ ఎందుకు? భారతదేశంలో యూరియా వినియోగం ఏటా 350 లక్షల టన్నులకుపైగా ఉంది. అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. రైతుల దృష్టిలో యూరియా లేకుండా వ్యవసాయం సాగదనే అపోహ బలంగా పాతుకుపోయింది. దీనికి ముఖ్య కారణాలు.యూరియా సబ్సిడీ వల్ల చాలా చౌకగా లభించడం.సులభంగా దొరకడం.పంట పచ్చగా మెరిసేలా “తక్షణ ప్రభావం” చూపడం వంటివి రైతుకు యూరియా వైపు ఆసక్తి చూపేలా చేస్తున్నాయి,అయితే శాస్త్రీయంగా చూస్తే రైతు వేసిన యూరియాలో కేవలం 35-40% మాత్రమే మొక్కలు గ్రహిస్తాయి. మిగతాది గాలిలో ఆవిరైపోయి గాలికాలుష్యానికి కారణమవుతుంది, లేదా భూగర్భ జలాల్లో కలసి నీటిని కలుషితం చేస్తుంది. దీని ఫలితంగా భూమి సారం తగ్గిపోవడం,పంట నాణ్యత క్షీణించడం,గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల ఉద్గారం పెరగడం వంటివి జరుగుతాయి. భూగర్భ జలాల్లో నైట్రేట్ పెరగడం వలన పిల్లల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి ఆరోగ్య సమస్యలు రావడం కూడా జరుగుతుంది .

**రైతుల అవగాహన రాహిత్యం:**

రైతులలో ఒక తప్పుడు అపోహ బలంగా పాతుకుపోయింది ఎక్కువ యూరియా వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందని కానీ వాస్తవం ఏమిటంటే..

యూరియా అధిక మోతాదు వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారుతాయి,చీడపీడల బెడద పెరుగుతుంది,మార్కెట్‌లో పంట నాణ్యత తగ్గుతుంది. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన లేక రైతులు యూరియాపైనే ఆధారపడుతున్నారు. ఇది దీర్ఘకాలంలో రైతుకూ, పుడమికీ హానిని కలుగ చేస్తుంది. ప్రభుత్వాల వైఫల్యం యూరియా సమస్యలో రైతు తప్పు ఒక్కటే కాదు. ప్రభుత్వాల తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. సబ్సిడీ అసమతౌల్యం: యూరియాకు భారీ సబ్సిడీ ఇచ్చి క డి ఏ పి, యం ఓ పి, మైక్రో న్యూట్రియంట్స్ వంటి సబ్సిడీ ఇవ్వకపోవడం

**అవగాహన లోపం:**

సంతులిత ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం కావడం

**ప్లానింగ్ లోపం:**

ప్రతి సీజన్‌లో యూరియా కొరత ఉంటుందని ముందుగానే తెలిసినా సరైన చర్యలు తీసుకోలేకపోవడం. రాజకీయ ప్రయోజనం: యూరియా సబ్సిడీని ఓట్ల కోసం వాడుకోవడం, దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రణాళిక చేయకపోవడం ప్రతి ఏడాది ప్రభుత్వం యూరియా సబ్సిడీ కోసం 1.5-2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఈ డబ్బు రైతు శిక్షణ, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహానికి వెచ్చిస్తే దేశం సుస్థిర వ్యవసాయ దిశగా ముందడుగు వేస్తుంది. యూరియాకు ప్రత్యామ్నాయాలు.. నానో యూరియా ఒక్క లీటర్ నానో యూరియా నలభై ఐదు కేజీల యూరియా బస్తాకు సమానం. దీని ద్వారా రవాణా, నిల్వ సమస్యలు తగ్గుతాయి. ఖర్చు తక్కువ, ఫలితం మెరుగ్గా ఉంటుంది. జీవ ఎరువులు అజటోబాక్టర్, ఫాస్పరస్ సొల్యూబుల్ బ్యాక్టీరియా, మైకోరైజా, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటివి వాడటం వలన నేల సారం పెరిగి, పంట నాణ్యత మెరుగవుతుంది. సేంద్రియ ఎరువులు గోమూత్రం, గో ఆధారిత ఎరువులు, వర్మీ కంపోస్ట్, బయో మాన్యూర్స్. నేలలో సేంద్రియ పదార్థం పెంచి దీర్ఘకాలిక సారాన్ని నిలబెడతాయి. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్ రసాయన, జీవ, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వాడితేనే సుస్థిర వ్యవసాయం సాధ్యం. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాలా మంది రైతులు నానో యూరియా, జీవ ఎరువులు వాడి మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. ..భవిష్యత్ తరాల కోసం బాధ్యతగా ఉండడం అవసర ప్రతి సీజన్ లో యూరియా కోసం క్యూల్లో నిలబడటం రైతు సమస్యకు పరిష్కారం కాదు. రైతు దృష్టిలో ఎక్కువ యూరియా ఎక్కువ దిగుబడి అనే అపోహను పోగొట్టాలి. ప్రభుత్వాలు యూరియా సబ్సిడీని క్రమంగా తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలి. యూరియా సమస్య రైతు సమస్య మాత్రమే కాదు, భూమి, పంట, పర్యావరణం, భవిష్యత్ తరాల ఆరోగ్య సమస్య కూడా. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించాలంటే రైతులు ప్రభుత్వం, వినియోగదారులందరూ కలిసి జీవ, సేంద్రియ వ్యవసాయ దిశగా అడుగులు వేయాలి. ఇది కేవలం అవసరం మాత్రమే కాదు భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవితానికి అందరి బాధ్యత. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# గ్రామ భూమి సమస్యలను పరిష్కరించడంలో పై స్థాయి అధికారులు విఫలం

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి

## ఇష్టానుసారంగా సమాధానాలు చెబుతున్న అధికారులు

## తమ సమస్య పరిష్కారం అవుతుందో కాదో తెలియక సతమతమవుతున్న రైతులు

కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్ : ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో గత కొన్ని నెలల నుండి వస్తున్న భూమి సమస్యలను పరిష్కరించడంలో పై స్థాయి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ రైతుల సమస్యలు పరిష్కరించకపోగా గ్రామ కార్యాలయం కు వచ్చిన రైతులపై విసుక్కోవడం దురుసుగా సమాధానం చెప్పడం ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి తీరు. కారణం గ్రామంలో ఉన్న రైతుల రైతుల భూమి సమస్యలను పరిష్కరించాలంటే గ్రామ అధికారికి చేతులు తడపాల్సిందే. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి లక్షలు దండుకొని ఎలాంటి రికార్డులు లేకపోయినా సరైన పత్రాలు లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకం ఆన్లైన్ చేయడం వంటివి వెన్నతో పెట్టిన విద్య ప్రస్తుత రెవెన్యూ అధికారి తీరు. డబ్బులు ఇవ్వని పేద రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ చూస్తాం చేస్తాం అని రైతులను కాలయాపన చేపిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో రైతుల సమస్య పరిష్కారం కావాలంటే గ్రామ రెవెన్యూ అధికారికి డబ్బులు చెల్లించాల్సిందే అనే తీరుగా గ్రామ రెవెన్యూ అధికారి వ్యవహరిస్తున్నారు. రైతుల నుండి లక్షలు వసూలు చేస్తూ సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎవరైనా రైతులు గ్రామ



రెవెన్యూ అధికారి గురించి పై స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసిన

ఏమీ చేయలేరని ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తించడం ఈ గ్రామ రెవెన్యూ అధికారి తీరు.ప్రజల రైతుల సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో జరిగే ప్రజా సమస్యల వేదిక స్పందనలో తమ అర్జీలను ఇచ్చిన కూడా తమకు న్యాయం జరగడం లేదని రైతులు వాపోతున్నారు. సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన రైతుల పట్ల పై స్థాయి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా అసహనంగా సమాధానం చెబుతున్నారు. దీనిని బట్టి రెవెన్యూ అధికారుల తీరు పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా నోటీసు ఇవ్వకుండానే మీ సమస్య పరిష్కారం అయ్యింది అని, విచారణ అధికారులు మీ గ్రామంలో విచారణ జరిపారని మీ సమస్య పరిష్కారం అయిందని రైతులకు ఇష్టానుసారంగా సమాధానాలు చెబుతున్నారు. అర్జీలు పెట్టుకున్న రైతులు తమకు తెలుపకుండా నోటీసులు ఇవ్వకుండా గ్రామంలో ఎలా విచారణ చేపడతారని అడగ్గా పై స్థాయి రెవెన్యూ అధికారులు రైతులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా మండల స్థాయిలో న్యాయం జరగకపోగా జిల్లా రెవెన్యూ అధికారికి కార్యాలయంలో అర్జీలు పెట్టుకున్న అక్కడి అధికారులు తీరు కూడా తూ తూ మంత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉయ్యాలవాడ గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి వచ్చిన రైతుల పట్ల ప్రవర్తించే తీరు సరిగా లేకపోగా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఇష్టానుసారంగా సమాధానం చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. ఉయ్యాలవాడ గ్రామంలో ఉన్న రైతులు తమ భూమి సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో తెలియక అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని గ్రామంలో అన్నదమ్ముల కలిసి ఉన్న రైతులు ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి నిర్లక్ష్యంగా ప్రవర్తించే తీరు, చేసే తప్పిదాల వల్ల రైతులలో తగాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా తమ గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి పట్ల విచారణ జరిపి తమ భూమి సమస్యలను పరిష్కరించాలని, రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తే నా లక్ష్యం

## కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

## రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి

## ట్రాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: దశాబ్దాల కల వరికపూడిశెల పూర్తి చేయకుంటే నా పదేళ్ల రాజకీయ జీవితం వ్యర్థమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాచర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ టాక్టర్ ర్యాలీలో ఎంపీ లావు, స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ర్యాలీలో మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 500 టాక్టర్స్ తో రైతులు పోటెత్తారు. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి మార్కెట్ యార్డ్ వరకు సాగిన ట్రాక్టర్స్ ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న రైతులకు స్వయంగా ట్రాక్టర్స్ ను నడిపి ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి అభివాదం చేశారు. స్థానిక రింగురోడ్, పార్క్ సెంటర్, బస్టాండ్, చంద్రవంక బ్రిడ్జి, నెహ్రూ నగర్ మీదుగా మాచర్ల మార్కెట్ యార్డ్ వరకు సాగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ.., రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ లావు ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తే నా లక్ష్యం..! పదేళ్ల రాజకీయ జీవితంలో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల వరికిపూడిసెల ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే లక్ష్యమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లాలంటే.. సాగు, తాగునీరు కీలక పాత్ర పోషిస్తుంటాయని.., అవి పుష్కలంగా ఉండాలంటే అందుకు తగిన విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించామన్నారు. వరికిపూడిసెల, జల్ జీవన్ మిషన్ ద్వారా వాటర్ గ్రీడ్ ను పూర్తి చేస్తే.., ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలానే రైతు ఉత్పత్తులను జిల్లా మార్కెట్ యార్డుకు తరలించేందుకు అణువుగా నియోజకవర్గంలో అనేక రహదారులను కలుపుతూ.., రాష్ట్ర, జాతీయ రహదారుల నిర్మాణాలకు రూ. 2, 500 కోట్లు ఖర్చు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని, ప్రాజెక్టులు మొత్తం వరద నీటితో నిండి జలకల సంతరించుకున్నాయని వివరించారు. సూపర్ సిక్స్ హామీలని అమలవుతున్నాయని, రైతుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు. రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి..! రైతు సంక్షేమానికి తిలోదకాలు వదిలి .., రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్ రెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజుగా జగన్ రెడ్డి రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూత అందిందని వివరించారు. బూటకపు ఓదార్పులు, దగాకోరు ధర్నాలతో జగన్ రెడ్డి అనేక కుట్రలకు పాల్పడుతున్నారని.., వాటిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని విమర్శించారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పెద్ద ఎత్తున టాక్టర్స్ తో తరలివచ్చిన ప్రతి ఒక్క రైతుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి రైతులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉత్తమ అవార్డు అందుకున్న జూనియర్ అసిస్టెంట్ రస్మిత రెడ్డి



వెల్దుర్తి ఆగస్టు 17 యువతరం న్యూస్: రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ నవ్య చేతులమీదుగా ఉత్తమ అవార్డు తీసుకున్న వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ రశ్మిత రెడ్డి. ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# గల్లంతు అయిన యువకుని మృతదేహం లభ్యం



బద్వేలు ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్:బద్వేలు సమీపంలోని లంకమల్ల అటవీ ప్రాంతంలోని పసుపుల గుండం లో శుక్రవారం మధ్యాహ్నం గల్లంతు అయిన హబిబుల్లా 32 శనివారం సాయంత్రం శవం గా కనిపించాడు మైదుకూరులోని మాహబూబ్ నగర్ వీధికి చెందిన 8 మంది యువకులు వరుస సెలవులు రావడంతో సరదాగా లంకమల్ల జలపాతాలు చూసేందుకు ఆటోలో శు క్రవారం ఉదయం అక్కడికి రావడం జరిగింది నలుగురు యువకులు ఈత కోసం పసుపు గుండం లోకి దిగారు వారిలో ముగ్గురు బయటికి రాగా హబీబుల్లా గల్లంతు అయ్యాడు అతని కోసం బద్వేలు అగ్నిమాపక సిబ్బంది అట్లూరు పోలీసులు రెండు రోజులు పాటు గాలించారు శనివారం సాయంత్రం, హబీబుల్లా శవం బయటపడింది శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు బద్వేలు రూరల్ సీఐ నాగభూషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగ పీఠిక లోని సోషలిస్టు,లౌకిక పదాలను రద్దు చేసే బిజెపి చర్యలను ప్రతిఘటించండి

## రాజ్యాంగం- సోషలిజం- లౌకికవాదం పై మితవాద శక్తుల దాడిని వివరిస్తూ సిపిఎం ఓపెన్ స్టడీ సర్కిల్





బద్వేలు ప్రతినిధి ఆగస్టు 17 యువతరం న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగం- సోషలిజం- లౌకికవాదం పై మితవాద శక్తుల దాడి ఏ విధంగా సాగిస్తున్నారో వివరిస్తూ సిపిఎం కార్యకర్తలకు ఓపెన్ స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. స్టడీ సర్కిల్ కి అధ్యాపకులుగా విచ్చేసిన పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014లో బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి రాజ్యాంగం మీద పలు విధాల దాడిని సాగిస్తున్నదని, 2019 ఎన్నికలలో స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పరచడంతో ఆ దూకుడును మరింత పెంచిందని, 2024 ఎన్నికల ప్రచారంలో ఈసారి పార్లమెంటులో 400 సీట్లతో అధికారం చేపడితే రాజ్యాంగాన్ని సవరించాలన్న తమ అసలు ఉద్దేశాన్ని మరోసారి ప్రకటించారని, బిజెపి గత ఎన్నికల కంటే బలం తగ్గినప్పటికీ రాజ్యాంగ మార్పు విషయంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ తమ దూకుడును తగ్గించడం లేదని, ఆర్ఎస్ఎస్ మొదటి నుంచి రాజ్యాంగానికి వ్యతిరేకమని, భారత రాజ్యాంగ స్థానంలో మనువాదపు ప్రాతిపదికన మరో రాజ్యాంగం ప్రవేశపెట్టి పూర్తి కేంద్రీకృత అధికారాలు కలిగి ఉన్న నిరంకుశ వ్యవస్థను నిర్మించాలని ప్రయత్నిస్తుందని, దేశంలో మైనార్టీలకు, దళితులకు, గిరిజనులకు, మహిళలకు తక్కిన వారితో సమాన హక్కులు లేని విధంగా బిజెపి కోరుకుంటున్నా హిందూ రాజ్యం స్థాపించి 90 శాతం ప్రజానీకానికి ఏ అధికారాలు లేకుండా చేసి కొద్దిమంది అగ్రవర్ణ కార్పొరేట్ శక్తులకు కూటమి పెత్తనం కొనసాగే విధంగా భారత దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలను మార్చివేయాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించుకొని ప్రజల హక్కుల మీద ప్రజాస్వామ్యం మీద తీవ్ర దాడి చేసిన సందర్భంగా 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రజాస్వామ్య వ్యతిరేక మార్పులను చేసి ఆ చర్యలకు అభ్యుదయం ముద్ర వేసుకోవడానికి రాజ్యాంగం పీఠికలో సోషలిస్టు, లౌకిక అనే పదాలను చేర్చిందని, ఎమర్జెన్సీ అనంతరం జనతా ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ప్రజాస్వామ్య వ్యతిరేక భాగాలను రద్దు చేసినప్పటికీ, రాజ్యాంగ పీఠిక లోని సోషలిస్టు లౌకిక పదాలను అలానే కొనసాగించిందని, కానీ ప్రస్తుతం ఆర్ఎస్ఎస్, బిజెపి ఈ రెండు పదాలను రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రజాస్వామిక వ్యవస్థ మూలాలపై బిజెపి కార్పొరేట్ కూటమి ఎక్కుపెట్టిన ఈ దుర్మార్గమైన దాడిని ఎదుర్కొని తిప్పి కొట్టడానికి సామాన్య ప్రజానీకాన్ని చైతన్యవంతుల్ని చేయడానికి ప్రధాన భాద్యత వామపక్ష కార్యకర్తల పైన అభ్యుదయ శక్తుల పైన ఉందని దేశంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం- సోషలిజం- లౌకికవాదం పై మితవాద శక్తుల దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ స్టడీ సర్కిల్లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, సగిలి రాయప్ప, చెప్పలి సుబ్బరాయుడు, పసుపుల షేక్ ఖైరోన్ బీ,శివ,బాబు, శాఖ కార్యదర్శులు కొండయ్య, బాలమ్మ, మస్తాన్ బీ,మూర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి



ఆగస్టు 17 యువతరం న్యూస్: గోకుల తిలకా గోపిక నందనా గోపాలా నేడు శ్రీ కృష్ణాష్టమి శ్రీ కృష్ణ జన్మోత్సవం వాడవాడలా పండుగ వేడుకలు ప్రతి ఇంట ఎంతో భక్తి శ్రద్ధలతో బాల శ్రీకృష్ణుని ఆనంద పాద ముద్రలు వెలుగులు చిగురిస్తున్నాయి ఆధ్యాత్మిక భావాలతో/ శ్రీకృష్ణం వందే జగద్గురు కృష్ణా ముకుందా మురారి గోవిందా కత్త కర్మ క్రియ అన్ని నేనే అంటూ గీతను బోధించావు ధర్మం వైపు నిలిచి లోక రక్షకుడుగా ధర్మాన్ని కాపాడావు/కానుల జన్మలో నీవు దేవకి వసుదేవుల ఇంట ఎన్నో జన్మల నోముల పంట ఆనందాల వెలుగుల బాట బాల శ్రీకృష్ణుని మహిమలు ఎన్నో చూపించావు తన నోటిలోనే పదునాలుగు బోనాలు చూపించావుఅమాయకంగా గోకులం కష్టాలను తరిమావుగోవర్ధన్ గిరి నెత్తి గోవులను కాపాడిన శ్రీమన్నారాయణ భక్తితోనీకు పూజలు చేస్తున్నాం/ నిన్ను తలుచుకోగానే కష్టాల్లో ఉన్న భక్తులను రక్షించి ఆదుకున్నావు గజేంద్రునికి మోక్షాన్ని ఇచ్చావు/ రి ద్రౌపది దేవి మాన సంరక్షకుడుగాస్త్రీల హృదయాల్లో నిలిచావు/ ఒకపక్క పేగు బంధం మరోపక్క పెంచిన అనుబంధం ఒకరు దేవకి మరొకరు యశోద ఇద్దరి తల్లుల ముద్దుల బిడ్డగా అల్లరి ముద్దుగా పెరిగావు/నీ జయంతి పండుగ రోజున నీ నామము వ్రేణువై వ్రేగనీ భక్తి పరవశ్యంలో మునగనినీయందు ప్రేమభావమే మా భక్తి/ శ్రీ కృష్ణాష్టమి రోజున చిరునవ్వులతో వెలుగు నిండగా చిరుమువ్వల గజ్జలతో మా ఇంటికి రావా! శ్రీకృష్ణ!! మా ఇంటికి రావా! శ్రీకృష్ణ నిన్ను కొలుచుట ఎన్నో జన్మల పుణ్య ఫలం/ మురళిలోలా..ముకుందా.. మాధవా.. మురారీ ..కమలనయనా...నీ నామమే మాకు ఆత్మా నంద మూ నిన్ను నిండు హృదయంతో పరిపూర్ణ విశ్వాసంతో నిస్వార్థంగా శ్రద్ధతో ఆరాధిస్తున్నాం సర్వాంతర్యామి నీవు ఈ కృష్ణాష్టమి రోజున మా సర్వ రక్షణ భారము నీదే కృష్ణా / నీవు భగవద్గీతలో చెప్పినట్లుగా నేను సమస్త జగత్తుకు ఉత్పత్తి కారణమైనాడు నా వల్లనే ఈ సమస్తము నడుస్తున్నది సృష్టి స్థితి లయ కారకుడు నేను పరిపూర్ణమైన భక్తి భావంతో నన్ను సేవించండి అని చెప్పిన మాటలు యదార్థం ద్వాపర యుగాన ధర్మాన్ని కాపాడే అవతారపురుషుడవు/ డాక్టర్ నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం గౌరవ ఉపాధ్యక్షులు

## పతంజలి బిగ్ అప్‌డేట్..
## ఆ రోజే మొదటి త్రైమాసిక ఫలితాల విడుదల




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన మొదటి త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. బాబా రామ్‌దేవ్ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ 30 జూన్ 2025తో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. కంపెనీ తన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న డైరెక్టర్ల బోర్డు సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కంపెనీ తెలిపింది.

**ఫలితాల తర్వాత ట్రేడింగ్ విండో క్లోజ్**

ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. అంటే ఈ సమయంలో కంపెనీతో సంబంధం ఉన్న ఏ ఇన్‌సైడర్ షేర్లను కొనుగోలు చేయలేరు లేదా విక్రయించలేరు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల ప్రకారం ఈ క్లోజింగ్ అమల్లో ఉండనుంది.


**వాటాదారులకు బోనస్ షేర్లు**

పతంజలి ఫుడ్స్ తన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను ఇవ్వబోతోంది. 2:1 బోనస్ షేర్లను జారీ చేయాలనే ప్రతిపాదనను తమ బోర్డు ఆమోదించిందని కంపెనీ జూలై 17న ప్రకటించింది. కంపెనీలో 1శాతం వాటా ఉంటే, అదనంగా 2షేర్లు ఉచితంగా లభిస్తాయి. అయితే, బోనస్ షేర్లకు రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించబడలేదు.

**4లో అదిరే లాభాలు**

మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ మంచి ఫలితాలను నమోదు చేసింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంలో రూ. 206.3 కోట్లు ఉంటే ఈ సారి రూ. 358.5 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఆదాయం 17.8% పెరిగి రూ. 9,692.2 కోట్లకు చేరుకుంది. కంపెనీ కూడా అద్భుతంగా ఉంది. గతేడాది ఇదే సమయంలో రూ. 376.5 కోట్లు ఉండగా.. రూ. 37.1% పెరిగి రూ. 516.2 కోట్లకు చేరుకుంది. మెరుగైన వ్యయ నియంత్రణ, పెరుగుతున్న స్కేల్ కారణంగా, కంపెనీ నిర్వహణ మార్జిన్ కూడా 4.6% నుండి 5.3శాతానికి పెరిగింది.

## జియో యూజర్లకు గుడ్‌న్యూస్..
## రూ.51లకే 5% డేటా.. నెలరోజుల వ్యాలిడిటీ!




డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి. అలాగే..జియో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తూనే ఉంది. దేశంలో మొట్టమొదటి టెలికాం నెట్‌వర్క్ ప్రొవైడర్‌గా జియో అటువంటి ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రూ. 51 చెల్లించడం ద్వారా వినియోగదారులకు అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో 5% నెట్‌వర్క్ కవర్ ప్రాంతంలో నివసించే, 5% స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులకు ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. మీరు జియో కస్టమర్ అయితే అపరిమిత 5% డేటా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**జియో రూ.51 ప్లాన్ ప్రయోజనాలు**

జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. జియో రూ.51 ప్లాన్ వినియోగదారులకు డేటాను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్లాన్ 3%హై స్పీడ్ 4 డేటాతో పాటు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు ప్రత్యేకంగా 1.5% రోజువారీ డేటాతో కూడిన ప్లాన్‌కు వర్తిస్తుంది. ఇది 1 నెల వరకు చెల్లుతుంది. ఈ డేటా ప్లాన్‌ను ఈ కొనసాగుతున్న యాక్టివ్ ప్లాన్‌లతో కలపడం ద్వారా వినియోగదారులు అపరిమిత 5 డేటాను పొందవచ్చు. దీనితో పాటు జియో రూ.101, రూ.151 ప్లాన్‌ల సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటా కూడా అందించనుంది.

జియో రూ.101 ప్లాన్ 6% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ అన్ని రోజువారీ 1% డేటా ప్లాన్‌లకు చెల్లుతుంది. అదే సమయంలో రోజువారీ 1.5% డేటా ప్లాన్‌తో ఇది 2 నెలల చెల్లుబాటుతో చెల్లుతుంది. 4 హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో రూ.151 ప్లాన్ 9%+దీ% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 2 నెలల చెల్లుబాటుతో రోజువారీ 1.5% డేటాతో కూడిన ప్లాన్‌తో చెల్లుతుంది. 4% హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో గత నెలలో రూ.198 ఖరీదు చేసే చౌకైన 5% ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. జియో రూ.198 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాలింగ్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో రోజువారీ 2 డేటా సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ రోజుకు 100 ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 14 రోజుల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి.

## సడెన్‌గా మీ అకౌంట్‌లో రూ.కోటి జమయితే ఏం
## చేయాలో తెలుసా..? లేదంటే చిక్కుల్లో పడతారు సుమా..




అకస్మాత్తుగా మీ ఖాతాలోకి కోట్ల రూపాయలు వస్తే.. మీరేం చేస్తారు. ఖర్చు చేస్తారా..? అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే. డిజిటల్ యుగంలో, ప్రతి లావాదేవీ ట్రాక్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో డబ్బును వేరే అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. ఒక్కోసారి ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. వాటిని చూసి మనమే ఆశ్చర్యపోతాం.. ఉన్నట్లుండి బ్యాంక్ అకౌంట్‌లో కోట్లు జమ అవుతాయి. ఎక్కడి నుంచి వచ్చాయో కూడా మనకు తెలియవు. ఇప్పటికే ఇటువంటి ఘటనలు చాలా సార్లు విని ఉండొచ్చు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ఘటనే జరిగింది. గ్రేటర్ నోయిడాలోని దంకౌర్‌లో మరణించిన ఒక మహిళ ఖాతాలోకి కోట్ల రూపాయలు డిపాజిట్ అయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవేళ మీకే ఇలా అకౌంట్‌లో ఉన్నట్టుండి కోట్ల డబ్బు డిపాజిట్ అయితే మీరు ఏం చేస్తారు. ఆ అకౌంట్ నుంచి డబ్బు ఖాళీ చేస్తారా..? ఒకవేళ మీరు అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే.. అలా చేయడం వల్ల మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడవచ్చు.. చివరకు జైలుకు కడా వెళ్లాల్సి రావచ్చు. నేటి డిజిటల్ యుగంలో ప్రతి లావాదేవీ రికార్డ్ అయి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీ అకౌంట్‌లో పడ్డ అమౌంట్‌ను ఖర్చు చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. అందుకే అలా డబ్బు పడిన వెంటనే ఫిర్యాదు చేయాలి. మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని హెల్ప్ విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేయండి. మీ ఫిర్యాదులో లావాదేవీ %×ణ%ని చేర్చడం మర్చిపోవద్దు. లేదా మీరు నేరుగా బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు.

**ఆర్బీఐ పోర్టల్‌లో ఫిర్యాదు ..**

అదే సమయంలో చట్టపరమైన చిక్కుల్లో పడొద్దని అనుకుంటే ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లి "ఫిర్యాదును సమర్పించు"పై క్లిక్ చేసి కంప్లైంట్‌ను ఫైల్ చేయండి. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత.. మీకు ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్ వస్తుంది. దానిని మిస్ చేయకుండా దగ్గర ఉంచుకోవాలి. భవిష్యత్తులో ఏదైన దర్యాప్తు జరిగనప్పుడు మీకు అది ఎంతో ఉపయోగపడుతుంది.

**పాస్‌వర్డ్‌లను మార్చండి**

కొన్ని సార్లు డబ్బు జమ చేసి అకౌంట్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భంలో సడెన్‌గా డబ్బు మీ అకౌంట్‌లో పడితే.. మీ అన్ని బ్యాంకింగ్ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ యొక్క పాస్‌వర్డ్‌లను మార్చండి. దీంతో పాటు టూ ఫ్యాక్టర్ సెక్యూరిటీ ఫీచర్‌ను ఆన్ చేయండి.లా చేయడం ద్వారా, మీ ఖాతాలలో దేనినైనా హ్యాక్ చేసే ప్రయత్నం జరిగితే.. అది విఫలమవుతుంది.

## ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ
## దినోత్సవం సందర్భంగా రోగులకు పాలు ,బెడ్లు పంపిణీ







వెల్దుర్తి ఆగస్టు 17 యువతరం న్యూస్: ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన అభివృద్ధిలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శృతి, స్టాఫ్ నర్స్ మాధవి, ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర రావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు అమీర్, తాజ్ బాబా, రాజు, ఈశ్వరయ్య, దస్తు,నజీర్, అశోక్, రాజశేఖర్, మారెన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.








## పెరుగుతున్న బంగారం ధర.. తులం ఎంత అంటే?














బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లీలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లీలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం ధరలు అనేవి రోజు రోజుకు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బ ం గా ం ఎ ు ముందుంటుంది. కానీ ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటు తున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు శుక్ర వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఆగస్టు 8, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,560 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.94,010గా ఉంది.ఆగస్టు 07, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,550గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.102,560గా ఉంది ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,560ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.94,010 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.94,010లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560, 22 క్యారెట్ల ధర 94,010లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.

## లోన్ పూర్తిగా కట్టేసినా.. మీ సిబిల్ స్కోర్ పెరగలేదా?
## అయితే ఇలా తప్పకుండా చేయండి!







రుణం పూర్తిగా చెల్లించినా, క్రెడిట్ స్కోర్‌లో వెంటనే మార్పు కనిపించకపోవచ్చు. రుణదాతల నుండి క్రెడిట్ బ్యూరోలకు సమాచారం నవీకరణకు సమయం పడుతుంది. లోన్ క్లోజర్ డాక్యుమెంట్లు, నో-డ్యూస్ సర్టిఫికేట్ పొందండి. క్రెడిట్ స్కోర్ అప్డేట్ కాకపోతే, క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్ ద్వారా వివాద పరిష్కారాన్ని అన్వేషించండి

రుణం చెల్లించడం అనేది తీసుకున్నవారి బాధ్యత. దాంతో పాటు ఒక ముఖ్యమైన ఆర్థిక మైలురాయి. ఇది మీ రుణ భారాన్ని తగ్గించడమే కాకుండా మీ క్రెడిట్ స్కోర్‌ను కూడా పెంచుతుంది. కానీ రుణం ముగిసిన తర్వాత కూడా మీ క్రెడిట్ స్కోర్ అప్డేట్ అవ్వకుంటే ఏమి చేయాలి? ఇప్పుడు తెలుసుకుందాం..

1 / 5

మీ ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ణయించడంలో మీ క్రెడిట్ స్కోరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు కొత్త లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి రుణదాతలు తరచుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తారు. మంచి స్కోరు మీరు డిఫాల్ట్ లేకుండా రుణాన్ని తిరిగి చెల్లించగలరనే హామీని ఇస్తుంది.

2 / 5

రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా క్రెడిట్ స్కోరు వెంటనే మార్పును ప్రతిబింబించకపోవచ్చు. ఎందుకంటే రుణదాతలు నవీకరించబడిన సమాచారాన్ని క్రెడిట్ బ్యూరోలకు నివేదించడానికి 30 నుండి 60 రోజులు పట్టవచ్చు - అందుకే రుణ స్థితి ఇప్పటికీ యాక్టివ్‌గా కనిపించవచ్చు. దీనికి కొన్ని కారణాలు ఉండవచ్చు, వాటిలో రుణదాత వారి వైపు స్థితిని నవీకరించకపోవడం, క్రెడిట్ బ్యూరో ప్రాసెసింగ్ సమయం, ఆలస్యమైన రిపోర్టింగ్ ప్రక్రియ, సరిపోలని సమాచారం లేదా డేటాను సమర్పించడంలో సాంకేతిక లోపం ఉన్నాయి.

3 / 5

ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి మీ రుణదాతను సంప్రదించి లోన్ క్లోజర్ డాక్యుమెంట్ల కోసం అడగండి. నో-డ్యూస్ సర్టిఫికేట్ లేదా లోన్ క్లోజర్ లెటర్ వంటి ముఖ్యమైన పత్రాలను మీరు పొందారని నిర్ధారించుకోండి. దానిలో మీ చివరి %జుచీ×% తేదీ కూడా పేర్కొనబడాలి. మీ రుణదాత క్లోజర్‌ను నిర్ధారించినప్పటికీ మీ నివేదిక మారకపోతే, మీరు క్రెడిట్ బ్యూరో అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, వివాద పరిష్కార పోర్టల్‌ను ఎంచుకుని, ఇంకా యాక్టివ్‌గా కనిపిస్తున్న లోన్ వంటి సమస్యను రుజువుతో ఎంచుకోవాలి.

4 / 5

ఈ సమస్య 7 నుండి 21 పని దినాలలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మీరు ఒక వివాదాన్ని లేవనెత్తిన తర్వాత, మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. క్రెడిట్ స్కోర్ లేదా %జ×డీ×ూ% స్కోర్ అనేది మీ క్రెడిట్ అర్హతను సూచించే మూడు అంకెల సంఖ్య. ఈ స్కోర్ మీ క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది, రుణ చెల్లింపులు, క్రెడిట్ కార్డ్ వినియోగం లేదా బిల్లుల చెల్లింపుతో సహా. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుండి 900 వరకు ఉంటాయి. స్కోరు ఎంత ఎక్కువగా ఉంటే, రుణాలకు ఆమోదం పొందే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి.

# బ్లాక్ చీర కట్టులో సికిందర్ అందాలు



టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన షామా సికిందర్ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించింది. బుల్లి తెరకు వెండి తెర స్థాయిలో అందాలు అద్దిన నటీమణుల్లో షామా సికిందర్ ఒకరు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా వచ్చిన చిన్నా చితకా ఆఫర్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ వెండి తెరపైనా తనదైన సత్తా చాటేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం కావడంతో సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో కొనసాగింది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఇప్పటికీ బిజీ బిజీగా ఉంది. బుల్లితెర, వెండి తెర పై తనదైన ముద్ర వేయడం కోసం చాలా కష్టపడ్డ షామా సికిందర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలతో అలరిస్తూ ఉంటుంది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌లకు ఎక్కువగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ రెగ్యులర్‌గా తన అభిమానుల కోసం అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. సహజంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో చాలా అందంగా ఉంటారు. అలాంటిది షామా సికిందర్ తన అందమైన హొయలతో చీర కట్టులో అందాలను చూపిస్తే నెటిజన్స్ తట్టుకోగలరా.. ఖచ్చితంగా ఈ స్థాయి అందంను మునుపెన్నడూ చూడలేదు అంటూ తెగ కామెంట్స్ చేస్తూ ఫోటోలకు కామెంట్స్ చేస్తూ మిలియన్స్ లో లైక్స్, షేర్స్ ఇస్తున్నారు.బ్లాక్ చీర కట్టులో నడుము అందం చూపిస్తూ, క్లీ వేజ్ షో చేస్తూ ముద్దుగుమ్మ షామా సికిందర్ చేసిన ఈ షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న షామా సికిందర్ ఎందుకు బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ కి కనిపించడం లేదడు అంటూ చాలా మంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై అయినా ఈ అందాల ముద్దుగుమ్మకు అవకాశాలు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. సోషల్ మీడియాకే ఈమె అందం పరిమితం కాకుండా ముందు ముందు మరింతగా విస్తరించాలని, ముఖ్యంగా వెండి తెరపై ఈమె స్టార్‌గా వెలుగు వెలగాలని నెటిజన్స్ ఆకాంక్షిస్తున్నారు. మరి ముద్దుగుమ్మ వెండి తెర రీ ఎంట్రీలో అయినా సక్సెస్‌లు దక్కి, స్టార్‌డం దక్కనేనా చూడాలి. బుల్లి తెరపై చూసిన సక్సెస్ ఈమెకు వెండి తెరపై కలగాలని అంతా కోరుకుంటున్నారు.బాలీవుడ్ సినిమాల్లో నటించడంతో పాటు ఈమె సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఈమె హీరోయిన్‌గానే కాకుండా ఐటెం సాంగ్స్ లోనూ నటించే అవకాశాలు దక్కించుకోవడం అవసరం అని కొందరు అంటున్నారు. మొత్తానికి షామా సికిందర్ అందాల చీర కట్టు ఫోటోలకు చాలా పెద్ద ఎత్తున కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోల గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతోంది. పెద్ద హీరోల సినిమాల్లో నటించేందుకు ఈ మధ్య సీనియర్ హీరోయిన్స్‌కి ముఖ్య పాత్రల్లో నటించే అవకాశాలు దక్కుతున్నాయి.ఆ సినిమాల్లో ఆఫర్లు రావడం ఖాయం, అంతే కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ ఈమె నటించే అవకాశాలు దక్కించుకోవచ్చు.

## బాస్ సినిమా.. ఇంకా ఆ ప్రాబ్లమ్ సెట్టవ్వలేదా?




ఏ సినిమానైనా ప్రొడక్షన్ పూర్తికాకముందే ఓటీటీ డీల్స్ క్లోజ్ చేసుకుంటున్నాయి. ఇక బడా స్టార్ల సినిమాలైతే ప్రొడక్షన్ పనులు పూర్తి కాక ముందే డిజిటల్ రైట్స్, ఓటీటీ రైట్స్, మ్యూజిక్ హక్కులు అమ్ముడవుతాయి. ప్రస్తుతం దాదాపు అన్ని సినిమాలకూ ఇదే తంతు జరుగుతోంది. కానీ మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ సినిమా విశ్వంభరకు ఓటీటీ బిజినెస్ మాత్రం ఇంకా పూర్తి కాలేదని తెలుస్తుంది.తన సినిమాకు ముందే ఓటీటీ అగ్రిమెంట్ పూర్తయ్యేలా చూసుకునే చిరుకు విశ్వంభర విషయంలో డిఫరెంట్ పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సినిమా ఓటీటీ అగ్రిమెంట్ చేసుకునేందుకు ఏ ఓటీటీ సంస్థ కూడా పెద్దగా ఆసక్తి కనబర్చడంలేదని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న మాట.దీన్నంతటికీ కారణం టీజరేనని అంటున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ సినిమాపై బజ్ పెంచకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. అయితే మేకర్స్ చెబుకున్న రేటుకు ఓటీటీలు అడుగుతున్న రేటుకు పొంతన లేదని అంటున్నారు. అసలు వాళ్లు చెప్పిన రేటుకు దగ్గరలోకి కూడా రాలేదని విశ్వంభర పెండింగ్ లో ఉందని చెప్తున్నారు.మేకర్స్ ఓటీటీ డీల్ క్లోజింగ్ కు రూ.75 కోట్లు అడుగుతున్నారని టాక్. అయితే ఓటీటీ సంస్థలు రూ.40 కోట్లు కూడా వెచ్చించేందుకు సిద్ధంగా లేవని సమాచారం. అయితే ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ పరిస్థితిలో మార్పు ఉంటుందని మేకర్స్ ఆశిస్తున్నారు. ట్రైలర్ తో సినిమాపై బజ్ క్రేయేట్ అవుతుందని.. అప్పుడు ఓటీటీలతో మళ్లీ బేరాలు ఉంటాయని ఆశిస్తున్నారు.అప్పుడు ఔట్ పుట్ చూసి ఓటీటీ సంస్థలు కచ్చితంగా తాము చెప్పిన రేటుకే డిజిటల్ రైట్స్ కొంటాయని ధీమాగా ఉన్నారు. అందుకే ఈ ట్రైలర్ పై మూవీటీమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుందట. మొత్తం మూడు ట్రైలర్లను కట్ చేసి చిరంజీవికి చూపించారట. అందులోంచి ఆయనే ఒకటి ఫైనలైజ్ చేశారని టాక్. మరోవైపు విశ్వంభర హిందీ రైట్స్ రూ.38 కోట్లకు అమ్ముడయ్యాయని తెలుస్తోంది.కాగా, బింబిసార ఫేమ్ వశిష్ఠ మల్లిడి ఈ సినిమాను సోషియో ఫాంటసీగా తెరకెక్కించారు. భారీ వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ తో ఈ సినిమాను తీర్చి దిద్దారు. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుంది.

## బాక్సాఫీస్ వద్ద మహావతార్ గర్జన.. బడా సినిమాలకు ఛాలెంజ్



మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ నుండి వచ్చిన తొలి పౌరాణిక యానిమేటెడ్ సినిమా మహావతార్ నరసింహ. హొంబలే ఫిల్మ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాలు రూపొందిస్తుంది. ఈ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఇటీవల మహావతార్ నరసింహ థియేటర్లలో రిలీజ్ అయ్యింది. ఇది పూర్తిగా యానిమేటెట్ సినిమా.ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. విడుదలకు ముందు ప్రమోషన్స్, స్పెషల్ ఈవెంట్స్ లాంటివి లేకుండా డైరెక్ట్ గా థియేటర్లలోకి వచ్చింది ఈ సినిమా. ఇక దేశవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి ప్రత్యేక స్పందన రావడంతో సినిమాకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి.అటు హిందీ వెర్షన్ లో అయితే ఈ సినిమా దూసుకుపోతోంది. దీనికి నార్త్ లో మాసివ్ రెస్పాన్స్ వస్తోంది. అక్కడ భారీ సంఖ్యలో స్క్రీన్లను ఈ సినిమాకు కేటాయిస్తున్నారు. ఇటు తెలుగులోనూ అదే స్పందన. ఊహించని రేంజ్ లో ప్రీ బుకింగ్స్ అవుతున్నాయి. నాన్ హాలీడే రోజు కూడా డీసెంట్ ఆక్యుపెన్సీ ఉంటుంది. ఫలితంగా ఈ సినిమా దేశవ్యాప్తంగా తొలి వారంలోనే రూ.53 కోట్లు వసూల్ చేసి పెద్ద సినిమాలకు ఛాలెంజ్ విసురుతుంది.తొలి వారంలోనే ఈ రేంజ్ రెస్పాన్స్ రావడంతో లాంగ్ రన్ లో కలెక్షన్లు పెరుగే ఛాన్స్ ఉంది.

## నేషనల్ అవార్డ్స్: బెస్ట్ మూవీగా భగవంత్ కేసరి.. సుకుమార్ కూతురికి అవార్డు



ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ హెడ్ , నిర్మాత అశుతోష్ గోవారికర్ ప్రకటించారు. అయితే ఈసారి టాలీవుడ్ సినిమాలకు పంట పండిందనే చెప్పాలి. వివిధ కేటగిరీల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటి పురస్కారాలు దక్కించుకున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. భగవంత్ కేసరి భళా! ఈసారి కేంద్రం ప్రకటించిన నేషనల్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి నిలిచింది. టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. శ్రీలీల, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్ సహా పలువురు కీలక పాత్రలు పోషించారు. సన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. హను-మాన్ కు రెండు అవార్డులు యంగ్ హీరో తేజ సజ్జా, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రూపొందిన హను- మాన్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటిన ఆ సినిమాకు ఇప్పుడు రెండు క్యాటగిరీల్లో నేషనల్ అవార్డులు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో హను-మాన్ కు అవార్డులు వరించాయి. ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను.. ఆ తర్వాత ఉత్తమ గేయ రచయితగా టాలీవుడ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ కు జాతీయ చలనచిత్ర అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను పురస్కారానికి ఎంపికయ్యారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన బలగం మూవీలోని ఆ పాట.. అందరి హృదయాలను తాకింది. సాంగ్ లోని ప్రతీ ఒక్క లిరిక్ కూడా అద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బేబీ సాయి రాజేష్ కు అవార్డు.. యంగ్ హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లీడ్ రోల్స్ లో నటించిన బేబీ మూవీ.. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయం సాధించింది. గతంలో పలు అవార్డులు కూడా అందుకుంది.

## తండేల్ సినిమాను పోలీ ఉన్న ఆ వెబ్ సిరీస్.. ఏది ఒరిజినల్ బాసు?



ఒకే తరహా ఆలోచన ఇద్దరు వ్యక్తులకు రావడం సాధారణమే. సినిమాలాంటి క్రియేటివ్ ఫీల్డ్ లో ఇది కాస్త ఎక్కువగా జరుగుతుంటుంది. ఒకే తరహా ఆలోచన ఇద్దరు వ్యక్తులకు రావడం సాధారణమే. సినిమాలాంటి క్రియేటివ్ ఫీల్డ్ లో ఇది కాస్త ఎక్కువగా జరుగుతుంటుంది. అలా కొన్నింటిని ఎవరూ గుర్తుపట్టరు. కానీ కొన్నింటిని ఈజీగా పట్టేస్తారు నెటిజన్లు. ఇప్పుడు అలాంటిదానికి గురించే మనం మాట్లాడుకునేది. తాజాగా ఓ వెబ్ సిరీస్ ట్రైలర్ రిలీజైంది. ఇది అక్కినేని నాగ చైతన్య రీసెంట్ హిట్ తండేల్ సినిమా స్టోరీని పోలిన్నట్లు కనిపిస్తుంది. మ్యాటర్ ఏంటంటే? వచ్చే వారం ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో అరేబియా కడలి అనే వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. నటుడు సత్యదేవ్ లీడ్ రోల్ లో నటించగా, ఆనంది ఫిమేల్ లీడ్ గా చేసింది. ఇటీవల రిలీజైన ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ చూస్తే మాత్రం అందరికీ నాగ చైతన్య రీసెంట్ బ్లాక్ బస్టర్ తండేల్ గుర్తుకు వస్తుంది. సోషల్ మీడియాలో నెటిజన్లు సైతం ఇదే చర్చించుకుంటున్నారు.తండేల్ లో శ్రీకాకుళం మత్స్యకారులు సముద్రంలో పొరపాటున పాకిస్థాన్ ఆర్మీకి చిక్కుతారు. ఇక అక్కడ జైల్లో అనేక నష్టాలు పడటం, బయట వాళ్ల కుటుంబాలు వారిని విడిపించడం కోసం ఢిల్లీకి వెళ్లడం ఇదంతా తాజా వెబ్ సిరీస్ అరేబియా కడలో ఉంది. పాకిస్థాన్ పోలీస్ వ్యాన్ లో హీరో గ్యాంగ్ వెళు న్నప్పుడు దాడి జరిగే సీన్ కూడా ఈ రెండింట్లో ఒకేలా కనిపిస్తోంది. ఇంతలా ఒకేలా ఉండడం చూసి సినీ ప్రియులు షాక్ కు గురవుతున్నారు. అయితే ఈ అరేబియా కడలి కథను చింతకింది శ్రీనివాస్ అనే ఓ విలేఖరి రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కించారు. వివి సూర్యకుమార్ దర్శకత్వం వహించగా, క్రిష్ ఈ సిరీస్ కు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. తండేల్ సినిమా చిత్రీకరణలో సమయంలో ఈ కథకు సంబంధించి వివాదం కూడా జరిగినట్టు తెలిస్తుంది. కానీ, నిజంగా ఏం జరిగిందో తెలీదు. అరేబియా కడలి సిరీస్ మాత్రం కొంత ఆలస్యంగా విడుదల అవుతుంది. అయితే తండేల్ సినిమాకు, ఈ సిరీస్ కు మధ్య గ్యాప్ తక్కువ ఉండటం వల్ల పోలికలను ఈజీగా కనిపెట్టేస్తున్నారు. ఇక తండేల్ లో నాగ చైతన్య, సాయి పల్లవి అలరించినట్లు, సత్యదేవ్, ఆనంది మెప్పిస్తారా లేదా చూడాలి.

## ఒక అగ్ర హీరో ఇంత పెద్ద తప్పు ఎలా చేస్తాడు?




ఓటీటీలు సినిమా వీక్షణ విధానాన్ని సర్వనాశనం చేసాయని, థియేటర్లకు వచ్చే ప్రజలను తగ్గించాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు అమీర్ ఖాన్. బాలీవుడ్ సూపర్ స్టార్ కొన్ని నెలల క్రితం మీడియా సమావేశంలో ఓటీటీలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. సినిమా బిజినెస్ ని దెబ్బ తీసిన మోడల్ ఇది అని అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు వేరే ఆప్షన్ లేకపోవడంతో థియేటర్లకు తప్పనిసరిగా వచ్చి జనం సినిమాలు చూసేవారని, ఇప్పుడు ఓటీటీలు సహా చాలా ఆప్షన్లు వచ్చేసాయని అమీర్ ఖాన్ ఆవేదన చెందారు.అయితే ఈ ఆవేదన అమీర్ ఖాన్‌లో సృజనాత్మకతను మరింతగా పెంచింది. అతడి భావజాలం ఒక కొత్త డిస్కవరీకి తెర తీసింది. ఇకపై అమీర్ ఖాన్ నటించే సినిమాలేవీ ఓటీటీల్లో విడుదల కావు. దిగ్గజ ఓటీటీలు అతడిని, అతడి సినిమాలను కొనలేవు. అమీర్ సొంత యూట్యూబ్ చానెల్‌లో మాత్రమే అతడి సినిమాలను ఎవరైనా వీక్షించగలరు. ఎప్పటికీ ఈ విధానం కొనసాగనుంది. అంతేకాదు.. నవతరంలో ఔత్సాహిక ఫిలింమేకర్స్ ని తన సొంత యూట్యూబ్ చానెల్ ద్వారా ప్రోత్సహిస్తామని కూడా అమీర్ ఖాన్ ప్రామిస్ చేసారు.పస్తుతం అమీర్ ఖాన్ %-%సీతారే జమీన్ పార్%-%ని పే-పెర్ వ్యూ విధానంలో తన అధికారిక యూట్యూబ్ చానెల్ లో విడుదల చేసారు. రూ.100 చెల్లించి 48 గంటల్లోపు ఈ సినిమాని వీక్షించే సౌలభ్యం అందుబాటులోకి తెచ్చారు. అయితే ఆపిల్ పరికరంలో వినియోగదారులకు మాత్రం రూ.179 వసూలు చేస్తుండడంపై ఫిర్యాదులు అందాయి. దానికి అమీర్ ఖాన్ నిర్మాణ సంస్థ క్షమాపణలు చెప్పింది. ధరను మార్చేందుకు తమ టీమ్ పని చేస్తోందని నిర్మాణ సంస్థ వెల్లడించింది.అయితే అమీర్ ఖాన్ వ్యూహం ఫలించి లాభాలు వచ్చాయా లేదా? అనేది ఇంకా తెలదు. యూట్యూబ్ లో ప్రజాదరణ ఎలా ఉంది? అనేది కొద్దిరోజుల పాటు వేచి చూడాలి.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.